

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 1 | జూలై | 2025 | పేజీలు : 19







# పేదల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

**పేదలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**

పేదింటికల నెరవేరాలన్నదే తమ ధ్యేయం


రాయపర్తిలో 14. 17 కోట్ల గోదాముకు శంకుస్థాపన

బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకున్నది

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య....

రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా వారి యొక్క అభ్యున్నతి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ మరియు వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని 14. 17 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిలువచేసే గోదామును మిగతా 2లో..



## నేడు కుమార షష్టి వేడుకలు

ఊకల్ నాగేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉదయం 6 గంటలనుండే అభిషేకాలు

2 లో



## విరోధిని అవతారంలో దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

ఐదవ రోజుకు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు

## గురుకులంలో విషాదం

పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి

కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఆందోళన

6 లో




శ్రీనివాస నర్సింగ్ హోం

శ్రీ డా॥ మురళి నాయక్ గారి బిల్డింగ్ నందు

డా॥ కె. నాగేశ్వర్ . కె. నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు, రైతులకు, మిత్రులకు

డాక్టర్స్ డే శుభాకాంక్షలు



24/7 SERVICE

Call:9912086876

సాయి పల్లవి హాస్పిటల్ మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పట్టణ ప్రజలకు జిల్లా అధికారులకు రైతులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు

డాక్టర్స్ డే శుభాకాంక్షలు



## విరోధిని అవతారంలో దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు



హనుమకొండ, జూన్ 30, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తి చేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి విరోధిని' గాను షోడశీ క్రమాన్ని అనుసరించి వహ్నివా సిని' గాను అంకరించి పూజ ారాధనలు నిర్వహించారు. విరోధిని నిత్య అమ్మవారు భక్తులకు శత్రు విజయము కలిగించును. వహ్నివాసిని కర్మఫలప్రాప్తి కలిగించుటయేగాక ఐశ్వర్యాభివృద్ధి కల్గించునని ఆలయ ప్రధానార్ధకులు భద్రకాళి శేషు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచినీటి వసతి, ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, నార్ల సుగుణ ఈఓ శేషుభారతి లు పర్యవేక్షించారు. శ్రీ మాతా , లలితాంబికా సేవా సమితి వారి ఆధ్వర్యంలో వరంగల్ మహానగరంలోని కాజీపేట, హనుమకొండ, వరంగల్లోని పలు ప్రాంతాలకు చెందిన నారీమణులు ఆషాడ శుక్ల పంచమిని పురస్కరించుకొని వందలాదిగా ఆలయానికి విచ్చేసి అమ్మవారికి సారె సమర్పించారు. ఈ రోజు పంచమి తిథి కావడంతో పంచమీ పంచభూతేషి పంచతన్మాత్రసాయికా అని లలితా సహస్రనామ ప్రమాణం, పంచభూతములకు ఈ జగన్మాతయే అధినాయకి అమ్మవారికి సారె సమర్పించడవం వల్ల పంచభూతములకు ప్రీతి కలిగి ప్రకృతి సమతౌల్యం కలిగి ఉండి ప్రాణి కోటి సుఖసంతోషాలతో వర్ధిల్లుతుందని ముత్తయిదువులు అమ్మవారికి సారె సమర్పిస్తారని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులలో మట్వాడ సి.ఐ శ్రీ గోపి తదితరులున్నారు.

## నేడు కుమార షష్టి వేడుకలు





గీసుగొండ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య)ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో నేడు కుమార షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు స్వామికి అత్యంత ప్రీతి పాత్రమైన రోజు!సమస్త దోషములు నశింప జేసి భోగభాగ్యాలు స్వామి శీఘ్రంగా ప్రసాదించు సమయం. ముఖ్యంగా సంతాన సాఫల్యం, ఆరోగ్యంకోసం, ఋణ బాధలనుండి విముక్తికై, ముఖ్యంగా వివాహం కోరుకుంటున్న వారికి ఇట్టి పర్వదినం ఒక వరం! నేడు స్వామి వారి అభిషేకం అర్చనల్లో భాగస్వామ్యం కావడం పూర్వ జన్మల సుకృతం.కుమార షష్టి పర్వదినం పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక అనుజ్ఞతో స్వామి మూల విరాట్టుకు, వల్మీకలో వశించు నాగేంద్ర స్వామి వారికి పంచ సూక్త విధానంగా వైభవంగా అభిషేకం అనంతరం అలంకారం,అర్చన మంత్రపుష్పం తీర్థ వితరణ ఉంటుందన్నారు.అభిషేకంలో పాల్గొనే భక్తులు ఉదయం 06:00 గం. ల వరకు రావాలనీ సూచించారు.కలియుగంలో ఈతి బాధలు మాటుమయం కావాలన్నా ఈ సంవత్సరం జరుగుతున్న అరిష్టాలు ప్రమాదల నుంచి సమస్త విశ్వాన్ని ఆర్ముఖునిగా పరిరక్షించు ఊకల్ సుబ్రహ్మణ్యేశ్వర స్వామియే శక్తి హస్తుడై రక్షిస్తాడని అన్నారు.

# పేదల అభివృద్దే ధ్యేయంగా

# ప్రభుత్వం పనిచేస్తుంది

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి తో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో ఆడపడుచులకు ఉచిత బస్సు తో పాటు ఉచిత కరెంటు 500 కే గ్యాస్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు ఇందిరమ్మ కలలుగన్న రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి సొంతింటి కల నెరవేరాలని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లను మంజూరు చేశామని ఇంకా కూడా మరిన్ని ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు గత బిఆర్ ప్రభుత్వం దాచుకొని దోచుకున్నదని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని దుయబెట్టారు వారు చేసిన అప్పులను ప్రతి నెల వడ్డీలతో చెల్లిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సంక్షేమ పథకాల అమలు కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు గతంలో పేదోడికి సన్న బియ్యం ఇయ్యాలని బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు పేదోడి కడుపు నింపాలనది ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలందరికీ సన్నబియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి గ్రామ సభలు ఏర్పాటు





చేసి వాటి ద్వారా వచ్చిన దరఖాస్తులను క్లుప్తంగా పరిశీలించి రైతుల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ నాయకులు సైనికులు వలే కృషిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధిని ప్రజలందరికీ వివరించి మూడు రంగుల జెండాను ఎగురవేయాలని అందుకు కార్యకర్తలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో రెండు లక్షల రూపాయలను ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా నిధులను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరిక మేరకు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి వరంగల్ ఎంపీ కడియం కావ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ నాగేశ్వరరావు టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి నాయకులు కాకిరాల హరిప్రసాద్ అశోక్ రెడ్డి కృష్ణారెడ్డి మహేందర్ రెడ్డి జనగాం జిల్లా కోఆప్షన్ మదర్ గోపాల్ రెడ్డి వనజ రాణి నంగునూరు అశోక్ కళ్యాణ్ గౌడ్ మునిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులకు పరిష్కారం చూపాలి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 30 మేజర్ న్యూస్:ప్రజావాణిలో వచ్చిన వినతుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి, పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 57 దరఖాస్తులు అందాయనీ, వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలు వ్యక్తపరిచిన సమస్యలను సున్ని





తంగా తీసుకుని, పెండింగ్లో ఉంచకుండా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వచ్చిన దరఖాస్తుల విషయంలో కూడా తగిన చర్యలు తీసుకొని తక్షణ నివేదికలు పంపించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యలపై దరఖాస్తు దారులకు సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను తెలియచేయాలని ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం ప్రజల సమస్యలు పరిష్కరించడమేనని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలి

### సదానందం సేవలు స్ఫూర్తి దాయకం: జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 30 మేజర్ న్యూస్:పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలిసదానందం సేవలు స్ఫూర్తి దాయకమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. పోలీసు శాఖలో 42 ఏళ్ల సేవలు అందించి, సోమవారం పదవి విరమణ పొందిన ఆర్ ఎస్ ఐ కే. సదానందం దంపతులను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ, ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారుప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవీవిరమణ అనంతరం ఎలాంటి సమస్యలు ఎదురయినా తనను సంప్రదించవచ్చని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ. ఏ. నరేష్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, రత్నం, శ్రీకాంత్, పోలీసు అధికారుల నేత యాది రెడ్డి,ఆర్ ఐ సైదులు,ఆర్ ఎస్ ఐరమేష్ పదవి విరమణ పొందిన సదానందం కుటుంబ సభ్యులు. పాల్గొన్నారు.



# ఎన్ లైటిక్ ఎడ్యుకేషన్ ప్రారంభం




### మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆవిష్కారోత్సవం

వరంగల్, జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య: 21వ శతాబ్దం విద్యా రంగాన్ని మార్చే దిశగా కీలకమైన అడుగు వేస్తూ ఎన్ లైటిక్ ఎడ్యుకేషన్ విద్యా సంస్థకు అంకురార్పణ జరిగింది. హైదరాబాద్ లోని ఎన్ లైటిక్ సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఫ్యూచర్ రెడీ పేరిట సంస్థ ప్రారంభ బ్రోచర్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను భవిష్యత్కు సిద్ధంగా ఉంచేలా నైపుణ్యాలు, వినూత్న విద్యను అందించడంలో ముందుండే నూతన తరం విద్యా సంస్థ ఎన్ లైటిక్ ఎడ్యుకేషన్ అని కొనియాడారు. ఇది సంప్రదాయ విద్యా విధానాలు, నూతన ప్రపంచ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఒక గొప్ప ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. సంస్థ దూరదష్టిని ప్రశంసించారు. ఈనాటి విద్యా వ్యవస్థ డిజిటల్ పరివర్తనతో కూడిన పరిశ్రమల అభివద్ధికి అనుగుణంగా ఉండాలని.. భవిష్యత్ సాంకేతిక ప్రపంచం వైపు యువతను నడిపించేలా ఒక బలమైన పునాది వేయాలని ఆకాంక్షించారు.

ఎన్ లైటిక్ స్థాపక బందం వెలుపుగొండ క్రిష్ణకిరిటి , ముడవత్ ప్రేమ్ నాయక్ మాట్లాడుతూ సంస్థ లక్ష్యం – సాంకేతికతను ఆధారంగా చేసుకుని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా, సమగ్ర విద్యా పరిసరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వ్యక్తిగత అవసరాలకు తగిన అధ్యయన మార్గాలు, ఏఐ ఆధారిత విద్యా వేదికలు, ఆంత్రప్రెన్యూర్షిప్ అభివద్ధి కార్యక్రమాలతో పాటు నెప్ 2020కు అనుగుణంగా నైపుణ్య ప్రామాణీకరణలు ఉన్నాయని వివరించారు. ప్రారంభ వేడుకలో ప్రముఖులు, విద్యావేత్తలు, యువ పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా పర్యావరణ బాధ్యతను ప్రతిబింబించేలా ఎన్ లైటిక్ బందం.. మంత్రికి ఆకుపచ్చ మొక్కను బహుమతిగా అందజేశారు.

# పరిశుభ్రతోనే సంపూర్ణ ఆరోగ్యం: డాక్టర్ మంతెన మౌనిక

కాటారం, జూన్ 30 మేజర్ సూర్య న్యూస్: పరిశుభ్రతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని కాటారం మండల వైద్యాధికారిని మంతెన మౌనిక అన్నారు. డాక్టర్ డే సందర్భంగా సూర్య ప్రతినిధితో మాట్లాడారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు, అత్యవసర సమయాల్లో రోగులు, క్షతగత్రులకు చికిత్స అందించేందుకు సేవా భావంతో పనిచేస్తున్నామని అన్నారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి పేద ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తున్నాం, ముఖ్యంగా ఇక్కడ ప్రజల ఆహార అలవాట్లపై ఎక్కువగా



అవగాహన కల్పించి రోజువారీగా సరైన పోషక పదార్థాలు తీసుకునే విధంగా తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.వర్షాకాలం నేపథ్యంలో జూలై నుంచి అక్టోబర్ వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఆ సమయంలో బ్యాక్టీరియా, వైరస్ ప్రజలపై ఎక్కువగా ప్రభావం చూపుతాయని తెలిపారు. ఈ సమయంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఇంటి ఆవరణలో ఉన్న పాత కూలర్లు, కొబ్బరి బోండాలు, పాత బకెట్లు, టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, మొదలగు వస్తువులలో వర్షపు నీరు నిలువ ఉండకుండా వాటి నుంచి నీటిని తొలగించాలన్నారు. ఇంటితోపాటు ఇంటి చుట్టూ పక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.

### వర్షం నీరు నిల్వ ఉండకుండా చూడాలి

వర్షం నీరు నిల్వ ఉన్నచోట దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో మురుగునీరుపై దోమలు గుడ్లు పెట్టడం వల్ల దోమల సంఖ్య పెరుగుతుందని అన్నారు. మురుగు నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్, కిరోసిన్ ను చల్లాలని తెలిపారు. మురుగు కాలువలలో మురుగు నిల్వ లేకుండా పూడుక తీసే పనులు చేయాలన్నారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. తాజా వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవలన్నారు. దోమలు ఈగలు ఇంట్లోకి రాకుండా దోమతెరలు ఉపయోగించాలి, జ్వరం, తలనొప్పి, వాంతులు ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు వెంటనే వైద్యులను దించాలని. వైద్యులను సంప్రదించి వారి సూచనల మేరకే వైద్యం తీసుకోవాలని అన్నారు. ఇష్టం వచ్చినట్లు మెడికల్ షాపులకు వెళ్లి టాబ్లెట్ తీసుకొని వాడ వద్దని సూచించారు. సీజనల్ వ్యాధులను అరికట్టడానికి జిల్లా స్థాయి అధికారులు సూచనల మేరకు



కాటారం ప్రాథమిక వైద్య సిబ్బంది తో ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని అన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అవగాహన కల్పిస్తూ దీనిలో భాగంగా ప్రతి మంగళ, శుక్రవారం లో డ్రైడే నిర్వహిస్తూ నీరు నిల్వ ఉండకుండా దోమల నివారణకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నమని పేర్కొన్నారు. కాటారం ప్రాథమిక వైద్యశాలలో సుమారు 30 మంది వైద్య సిబ్బందితోపాటు 38 మంది ఆశా కార్యకర్తలు ఉన్నారని ప్రతిరోజు ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. డాక్టర్స్ డే సందర్భంగా మండల ప్రజలకు, తోటి వైద్య సిబ్బంది, మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పెండింగ్ ఉండొద్దు




## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి జూన్ 30 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు, సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 85 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 39, గృహ నిర్మాణ శాఖకు16, ఉపాధి కల్పనకు 3, పెన్షన్ 6, ఇతర శాఖలకు సంబంధించినవి 21 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని, పరిష్కరించుటకు వీలుకాని సమస్యలను ఎందుకు పరిష్కరించబడవో దరఖాస్తు దారునికి వివరించే ప్రయత్నం చేయాలని, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరించిన వివరాలు దరఖాస్తుదారుడి మొబైల్ కి సమాచారం అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి సదస్సు దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 30, మేజర్ న్యూ సూర్య: భూభారతి పోర్టల్ లో సమస్యలను పరిష్కరించేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని, రెవెన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తు లను త్వరతగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. రెవెన్యూ కు సంబంధించిన వివిధ అంశాల పైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆర్డిఓ, తాసిల్దారులతో కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్₹ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్₹ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి సాధ్యమైనంత వరకు అన్ని దరఖాస్తులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.దరఖాస్తులను పరిష్కరించే క్రమంలో టెక్నికల్ లేక ఇతర సమస్య ఎదురైతే రాష్ట్రస్థాయి నుండి వెను వెంటనే సహకరించేందుకు టీం సిద్ధంగా ఉందన్నారు. ఏదైనా దరఖాస్తులకు సర్వే అవసరమైతే మండలాల వారిగా సపరేట్ గా పెట్టుకోవాలని, ల్యాండ్ అండ్ సర్వే డిపార్ట్మెంట్ వారి ద్వారా అట్టి వాటికి సర్వే నిర్వహిస్తామని తెలిపారు. జాతీయ సాంఘిక కుటుంబ ప్రయోజనం కింద వచ్చిన దరఖాస్తు లకు సంబందించి తొందరగా వెంటనే విచారణ చేసి ప్రతిపాదనలని పంపించాలని పేర్కొన్నారు. సీఎం ప్రజావాణి కి ప్రాధాన్యత ఇవ్వాలని, మండల స్థాయిలోనే



సమస్య లను తొందరగా పరిష్కరిస్తే జిల్లా స్థాయిలో జరిగే గ్రీవెన్స్ కి తక్కువ మంది వచ్చే అవకాశం ఉంటుందన్నారు .ప్రజలకు కూడా సౌలభ్యం గా ఉంటుందన్నారు. తహసీల్దార్ స్థాయిలో జారీ చేసే కుల, ఆదాయం తదితర సర్టిఫికెట్ లను నిర్దేశిత గడువు లోగా ఇవ్వాలన్నారు. ముఖ్యంగా కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం అయినందున విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్ లను త్వరగా జారీ చేయాలని తెలిపారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ప్రజావాణికి 176 అర్జీలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 30, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో వచ్చిన వినతులను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజలు అందించిన వినతులను వెంటనే సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 176 వినతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించాలన్నారు. వచ్చిన పలు వినతులపై తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లాలోని పలువురు తహసిల్దార్లను





వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు

### అధికారుల నిరంతర పర్యవేక్షణ

### 15 రోజులు.. టార్గెట్ 5000 నిర్మాణాలు

### జిల్లా నుండి మొదలు గ్రామ స్థాయి వరకు అన్ని కార్యాలయాలలో ఇంకుడు గుంతలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 30, మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు చేరేంత వరకు అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా ప్రజల నుండి కలెక్టర్ వినతులను స్వీకరించారుస్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖ వారికి అందజేస్తూ త్వరితగతిన ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి పరిష్కరించాలన్నారు. గ్రీవన్స్ కి 59 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. గ్రీవెన్స్ అనంతరం వివిధ అంశాలపై అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూమంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయి లబ్ధిదారులకు నగదు జమ అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ముగిసేంత వరకు పర్యవేక్షణ నిరంతర ప్రకియ జరగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మాత్రమే ఇసుక ఉచితంగా రవాణా జరిగేలా తహసీల్దార్ లు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఫీవర్ సర్వేను ప్రారంభించాలని, సీజనల్ వ్యాదులు ప్రబలకుండా డిపిఓ, డీఎంహెచ్వో, మున్సిపల్ కమిషనర్ సమన్వయంగా పనిచేయాల న్నారు. జిల్లాలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, జిల్లా లో టీబీ ఉన్న వారిని



గుర్తించాలని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి భూ భారతి పోర్టల్ లో నమోదు చేసి త్వరగా విచారణ చేయాలన్నారు. మన జిల్లా మన నీరు లో భాగంగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు వారి పరిధిలో గల మండల, గ్రామ స్థాయిలోని అన్ని కార్యాలయాల్లో తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతను నిర్మించాలన్నారు. జులై 15లోగా 5000 నిర్మాణాలు పూర్తి కావాలన్నారు తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతను నిర్మించే విధానం పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టరేట్లో మన జిల్లా మన నీరులో భాగంగా తక్కువ ఖర్చుతో మొట్టమొదటిగా నిర్మించిన ఇంకుడు గుంతను అన్ని శాఖల అధికారులకు చూపించి నిర్మాణ తీరును, ప్రాధాన్యతను తెలిపారు. కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఆర్డివో లు, డి అర్ డి ఏ పీడీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు





# ప్రజావాణి వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి

### జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్

వరంగల్ టౌన్, జూన్ 30, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలనిజిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తెలిపారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం సందర్భంగా బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్పయ్ ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్





మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను మానవతా దృక్పథంతో క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వినతులు పెండింగ్ లో ఉండకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇన్చార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్, రవీందర్, రాడేకర్, హెచ్ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ,డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ,హెచ్ ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### మైలారంలో ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



రాయపర్తి జూన్ 30, మేజర్ న్యూస్ సూర్య: పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమును వేగవంతంగా అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అధికారులను ఆదే శించారు. సోమవారం మండలంలోని మైలారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఖర్చులను వారిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే బిల్లులు వస్తాయని చెప్పారు. ఇళ్ల నిర్మాణంలో జాప్యం చేయకుండా త్వరగా పనులను పూర్తిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి డి ఆర్ డి వో పి డి కౌసల్య దేవి తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ నాయక్ ఏపిఎం కిరణ్ కుమార్ ఏపిఓ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలసిన వరంగల్ ఏఎస్పి



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 30, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ డివిజన్ నూతన ఏఎస్పీగా భాధ్యతలు చేపట్టిన శుభం ప్రకాష్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకముగా కలుసుకొని మొక్కను అందజేశారు. నిరుపేద ప్రజలకు సత్వరమే న్యాయం అందించే రీతిలో క్రింది స్థాయి అధికారులపై పర్యవేక్షణ ఉండాలని సీపీ నూతన ఏ. ఎస్పీ కి సూచించారు




# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

### సూపరిండెంట్ గట్టు శ్రీనివాస్ పదవి విరమణ




జఫర్ గడ్, జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మండల అభివృద్ధి అధికారి సుమన్, తాజా మాజీ ఎంపీపీ సుదర్శన్ అన్నారు. సోమవారం మండల పరిషత్ లో సూపరిండెంట్ గ బాధ్యతలు నిర్వహిస్తున్న గట్టు శ్రీనివాస్ద్ సోమవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యత విధంగ పనిచేసినప్పుడు జీవితంలో ఎంతో సంతృప్తిని కలుగజేస్తుందని అన్నారు. ఉద్యోగ పదవీ విరమణ పొందిన గట్టు శ్రీనివాస్ దంపతులకు వారు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రత్యేక సూపరిండెంట్ గా తన వంతు బాధ్యతలు పూర్తి స్థాయిలో నిర్వహించారని అభినందనలు తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అయినప్పటికీ ఎన్నో సంవత్సరాలుగా సహ ఉద్యోగులతో పనిచేసి 37 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించారని అన్నారు.అదేవిధంగా తన శేష జీవితంలో కుటుంబంతో సుఖ సంతోషాలతో గడపాలని సందర్బంగా కోరారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగి తో తమకున్న ఉన్న అనుభూతిని పంచుకున్నారు. పదవీ విరమణ కార్యక్రమంలో తాసిల్దార్ శంకరయ్య, డిప్యూటీ తాసిల్దార్ అనిల్ బాబు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 49 రద్దు చేయాలి

### గుడిసె వాసులకు హక్కు పత్రాలు

### ఇచ్చి కనీస వసతులు కల్పించాలి

### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

ఏటూరునాగారం. జూన్ 30. మేజర్ న్యూస్ సూర్య: జీఓ నెంబర్ 49 ను రద్దు చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటిడిఏ ముందు ధర్నా నిర్వహించి పిఓకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్, జిల్లా అధ్యక్షులు దుర్గి చిరంజీవి మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులను అడవుల నుంచి వెళ్ళగొట్టేందుకు కుట్రపూర్వకంగా అటవీ సంరక్షణ, జంతు జీవ వైవిద్యం పరిరక్షణ పేరుతో అక్కడి ఆదివాసుల ప్రజా అభిప్రాయం లేకుండా జీఓ నెంబర్ 49 తీసుకొచ్చాయని, దీనివల్ల మహారాష్ట్రలోని తడోబా అంగేరి






రిజర్వు ఫారెస్ట్ లతో తెలంగాణలోనే ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కలిపి రిజర్వు ఫారెస్ట్ గా ప్రకటించిందని, 339 ఆదివాసి గ్రామాలు ఖాళీ చేయించాలని చూస్తున్నాయని,49 జిఓ వల్ల ఆదివాసీలు వారి మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని, అడవులు జంతువులు పైన ఉన్న ప్రేమ మనసుల పైన లేదా అని, వెంటనే 49 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎటునాగారం మండలం కొమరం భీం కోయగూడెం, లక్ష్మీ దేవర నాయకులగూడెం, గూడసవాసులపై ఫారెస్ట్ అధికారుల దాడులు నిలిపివేయాలని,వారికి పత్రాలు ఇచ్చి,కనీస వసతులు కల్పించాలని, ఐటీడీఏ ద్వారా ఆదివాసులకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఐటీడీఏ పీవో చిత్ర మిస్రాకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ ఉంది చిరంజీవి,జిల్లా కమిటీ సభ్యులు కోటే కృష్ణారావు, కోరం చిరంజీవి, తోలం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో విషాదం

పరకాల, జూన్ 30, మేజర్ న్యూస్: పరకాల మండలం మల్లక్కపేట సాంఘిక సం క్షేమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఏకు శ్రీ వాణి (15) ఆత్మహత్యకు పాల్పడి ంది. పరకాల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ రాజీపేట కు చెందిన శ్రీ వాణి ఉదయం టిఫిన్ సమయంలో వాష్ రూమ్ కు వెళ్లి చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం పరకాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. పదవ తరగతి చదువుతున్న శ్రీ హణి మధ్యాహ్నం హాస్టల్ లోని వాష్ రూమ్ లో చున్నితో ఉరి వేసుకొని కనబడింది. గమనించిన విద్యార్థినీలు ఉపాధ్యాయులకు తెలపడంతో వారు చికిత్స నిమిత్తం శ్రీ వాణిని పరకాలలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని పరిశీలించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. అయితే సోషల్ వెల్ఫేర్ సిబ్బంది శ్రావణి తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ అమ్మాయి హాస్టల్ లో జారిపడిందని , హాస్పిటల్ కు తరలిం చామని అక్కడికి రా వాలంటూ సమాచారం ఇచ్చినట్లు శ్రావణి తల్లిదండ్రులు తెలిపారు. హుటాహుటిన హాస్పిట ల్ కు చేరుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు , బంధువులు శ్రావణి మృతదేహాన్ని ఒక్క సారిగా చూసి తల్లడిల్లి పోయారు. ఆమె మృతి పై పలు అనుమానాలు వ్యక్తం చేశారు.





అందరితో సన్నిహితంగా ఉండే ఆమె ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదన్నారు. దీనిపై నిజనిజాలు తెలుసుకునేందుకు సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కు వెళ్లగా వారిని లోనికి రాకుండా నిలిపి వేశారు. దీంతో పోలీసులకు, విద్యార్థిని బంధువులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కొద్ది సేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వారు గేట్ ముందు బైఠాయించి ఆందోళన చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఏసిపి సతీష్ బాబు హాస్టల్ వద్ద ఎవరు గొడవ చేయవద్దని , ఆందోళన చేస్తే మిగితా విద్యా ర్థినులు భయపడుతా రంటూ వారికి సర్ది చెప్పారు. పూర్తి వివరాలు సేక రించిన తరువాత తప్పకుండా న్యాయం చేస్తామని ఏసిపి హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు.సిఐ క్రాంతి కుమార్ విచారణ చేపట్టారు.

# గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్ల పట్టాలకు స్థలం కేటాయించాలి

### జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేత

### మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి

తాడ్వాయి జూన్30మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాటాపూర్ గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం 2023 సంవత్సరంలో ఒక్కొక్కరికి 75 గజాలు ఇంటి స్థలాన్ని 108 మంది లబ్ధిదారులకు అందజేశారని వాటిని ఎవరికి వారికి అందిస్తే వారు గుడిసెలు వేసుకుంటారని మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఇంటి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులతో కలిసి ములుగు జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక్కొక్కరికి 75 గజాల చొప్పున 108 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందించారని ఇప్పుడు అధికారులు ప్రభుత్వం దాన్ని తాత్కారం చేస్తున్నారని మండిపడ్డారు.అప్పుడు ఇంటి స్థలాలు ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషించారని అయితే అధికారులు తిరిగి ఆ స్థలాలను




ఎందుకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందు నాయక్ మాట్లాడుతూ లబ్ధిదారులు అనేకసార్లు ఎమ్మార్వో, కలెక్టర్ కలిసినా కూడా వాళ్ల సమస్యలు విన్నవించిన కూడా పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దిడ్డి మోహన్ రావు,మాజీ సర్పంచ్ పూలూరి గౌరమ్మ,మాజీ ఎంపిటిసి ధనక నరసింహారావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు రంగు సత్యం,సాయిరి లక్ష్మీ నరసయ్య,వహీద్,లంజబెల్లి రాంబాబు,వెంకటేష్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను పరిశీలించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలు తమ సమస్యలకై ప్రజావాణి లో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యు అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలిసి గ్రీవెన్స్ లో ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కేసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన లేదల్ల రమాదేవి మహబూబాబాద్ మండలం సింగారం గ్రామంలో గల తన తండ్రి పేరు పైన ఉన్న భూమి ఇతరులకు పేరు మార్పిడి ఎలా జరిగింది, ఏవిధమైన పత్రాలు సమర్పించారో తెలుపగలరని సమాచార హక్కు చట్టం దరఖాస్తు ద్వారా ప్రజావాణిలో కోరారు.తొర్రూరు మండలం మడిపల్లి గ్రామానికి చెందిన సరోజన తను గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న మడిపల్లి శివారులో ఉన్న భూమి ప్రొహిబిటెడ్ భూమి అని చూపిస్తుందని అట్టి దానిని సరిచేయగలరని కోరారు.కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామినికి చెందిన బోడ కవిత తను భర్త ను కోల్పోయి ఒంటరిగా ఎటువంటి ఆధారం లేకుండా జీవిస్తున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు రానీయకుండా కొంతమంది ఇందిరమ్మ ఇళ్ళ కమిటీ సభ్యులు ప్రయత్నిస్తున్నారని, తన కుటుంబ పరిస్థితి అలోచించి తనకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా న్యాయం చేయాలని కోరారు. పట్టణంలోని బాబాగుట్ట ఎర్రబోడ్ కాలనీకి చెందిన షేక్ జరీనా తనకు ఖాళీ స్థలం ఉన్నదని, ఇల్లు లేదని ప్రభుత్వం వారు మంజూరు చేసే ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన గొల్లపల్లి రామనాథం తన తండ్రి పేరున ఉన్న భూమి మా ఇతర కుటుంబ సభ్యులు తమకు ఉన్న భూమి కంటే ఎక్కువ భూమి తమ పాస్ బుక్ లో నమోదు చేపించుకొని, ప్రభుత్వం నుండి రావాల్సిన లబ్దిని పొందుతున్నారని అట్టి సర్వే నెంబర్ లను సర్వే చేపించి తనకు రావలసిన భూమి ఇప్పించగలరని కోరారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణీ లో వచ్చిన ( 148 ) దరఖాస్తులను వివిధ శాఖ ల అధికారులకు సమస్యల పరిష్కారానికై అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జెడ్.పి. సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధు సూధ నరాజు, హౌసింగ్ డి.ఈ రాజయ్య, ఏ.డి.సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, డి.ఎస్.ఓ ప్రేం కుమార్, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.డి.గ్రౌండ్ వాటర్ సురేష్, ,డి.హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ట్రైబల్ వేల్ఫేర్ అధికారి దేశీరాం, ఎంప్లాయ్మెంట్ అధికారి రజిత, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఎల్.డి.ఎం.సత్యన్నారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## రోడ్డు షోల్డర్ వర్క్ లో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించం

### పంచాయతీరాజ్ డి ఈ శ్రీనివాస్



తొర్రూర్ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : చర్లపాలెం నుండి చీకటియ పాలెం గ్రామానికి రోడ్డుకు ఇరువైపులా షోల్డర్ వర్క్ పనులలో నాణ్యత మట్టి ప్రమాణాలు పాటించకపోతే ఉపేక్షించే లేదని పంచాయతీరాజ్ డి ఈ శ్రీనివాస్ అన్నారు. సోమవారం చీకటపాలెం గ్రామానికి వెళ్లే మెయిన్ రహదారి చుట్టుపక్కల సివిల్ కాంట్రాక్టర్ వెంకటరెడ్డి అక్కడి మట్టి తవ్వి అక్కడే పోస్తున్నాడని మీడియా సమాచారం అందించగా అక్కడికి వచ్చిన డి ఈ శ్రీనివాస్ రోడ్డు ఇరువైపులా షోల్డర్ పని విధానాన్ని పరిశీలించడం జరిగింది. నాణ్యత ప్రమాణాలు పాటించలేదంటూ ఆయన మీడియాకు తెలియజే శారు. ఈ వర్క్ కు సంబంధించిన బిల్లును కూడా మంజూరు చేయమని ఆయన తెలిపారు. ఈ పనికి సంబంధించిన కాంట్రాక్టర్ ను పని వివరాలను అడిగి తెలుసుకుని తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ లు దయాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య

తొర్రూర్ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు తాళ్ల మల్లయ్య అన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో, అమరవీరుల స్తూపం వద్ద, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు, శాంతియుత దీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మలుదశ ఉద్యమంలో నీళ్లు నిధులు నియామకాలు అంటూ సాగిన పోరాటంలో అనేక మంది ఉద్యమకారులు బలిదానాలు పోరాటాలు చేయడం మూలంగానే తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.





14 సంవత్సరాలు పోరాటం చేసిన ఉద్యమకారులను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి ఉద్యమకాలను సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా దోపిడికి గురిచేసిందన్నారు. అనంతరం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని గుర్తించి పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు మండల కేంద్రాలలో 240 గజాల జాగను నెలకు 25 వేల పెన్షన్ను అందిస్తామని ఎన్నికల్లో ప్రచారం చేసిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయక కాలయాపన చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పందించి తెలంగాణ మలిదశ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యమకారులకు న్యాయం చేకూర్చాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ఉద్యమకారుల యొక్క, సత్తా ఏంటో స్థానిక ఎన్నికల్లో రుచి చూడాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధ్యక్షులు, అనపురం వెంకన్న గౌడ్ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి నరసింహారెడ్డి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, నాయకులు వేల్పుల వెంకన్న విద్యాసాగర్, దామోదర్ సురేష్ వేల్పుల అశోక్ రెడ్యా నాయక్ ఎం వెంకన్న దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు



### ఉద్యోగ విరమణ కాదు ఆరోగ్య రిత్యా విరమణ

### ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు

### మారుమూల ప్రాంతాల్లో ఉద్యోగం చేయడం అదృష్టంగా భావించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 30 (మేజర్ న్యూస్): మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని, ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ కాదని ఆరోగ్యరీత్యా విరమణని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి చిట్టి రెడ్డి రవీందర్ రెడ్డి, ఏటూరునాగారం ఎంపీడీవో రాజ్యలక్ష్మి, వాజేడు డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ లు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ 61సంవత్సరాలు పూర్తి చేసుకున్న అనంతరం కలెక్టర్ స్థాయి నుండి అటెండర్ స్థాయి వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ పొందాల్సి ఉంటుందని, పదవీ విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. గతంలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు కొంతమేరకే లబ్ది పొందే అవకాశం ఉండేదని నేడు పలు రకాలుగా లబ్ధి పొందే అవకాశం లభించింది ని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా అధికారి వరకు ఉద్యోగ బాధ్యతలు




నిర్వహిస్తున్న క్రమంలో ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని, అవే ప్రభుత్వ ఉద్యోగికి గౌరవం సంతృప్తి ఇస్తుందని అన్నారు. అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని అన్నారు. పదవి విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నిజమైన జీవితం ప్రారంభమవుతుందని, ఆరోగ్యం ఐశ్వర్యం జీవితంలో ముఖ్యమైన అని అన్నారు. క్రింది స్థాయి ఉద్యోగం నుండి ఉన్నత స్థాయి ఉద్యోగం పొందడానికి ఉద్యోగం చేసే సేవలే గుర్తింపునిస్తాయని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కష్టంతో ఇష్టంగా ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు వారి జీవితాలు ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, మండల అధికారులు, సిబ్బంది, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణతో మహిళలు ఆర్థిక పురోగతిని సాధించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 30, మేజర్ న్యూస్ సూర్య: స్వయం సహాయక సంఘానికి చెందిన మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ విజయవంతంగా ఏడాది ని పూర్తి చేసుకోవడం అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటై విజయవంతంగా సాగుతుండగా జిల్లా కలెక్టర్ సందర్శించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రుల సమక్షంలో గతేడాది జూన్ 29వ తేదీన ప్రారంభించినట్లు తెలిపారు. ప్రారంభోత్సవం నుండి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర అధికారులతో కలిసి క్యాంటీన్ ను సందర్శించి అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. నిర్వాహకులు నికితాంజలి బృందంతో కలెక్టర్ సంభాషించారు. క్యాంటీన్ నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మహిళలు మరింత ఆర్థిక పురోగతిని సాధించాలన్నారు. ఇదేవిధంగా మహిళలు విజయవంతంగా క్యాంటీన్ ను నిర్వహిస్తూ సమాజంలోని మరేంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలవాలని తెలిపారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించిందని, తద్వారా మహిళలు పురోగతి సాధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి తదితరులతో పాటు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సరైన పత్రాలను చూపించి సీజ్ చేసిన వాహనాన్ని తీసుకెళ్లండి

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే




భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 30 మేజర్ న్యూస్: జిల్లాలోని వివిధ కేసుల్లో పోలీసు స్టేషన్లలో సీజింగ్ లో ఉన్న 182 వాహనాలను, సరైన పత్రాలు, ఆధార్ కార్డు చూపించి వాహన యజమానులు తీసుకెళ్లాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్ లో అందజేసి వాహనాలను తీసుకెళ్లాలని, వాహనాల జాబితా జిల్లా పోలీస్ వెబ్ సైట్, ట్విట్టర్, లేదా ఎక్స్, ఫేస్ బుక్. లో పోస్ట్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. 6 నెలల లోపు తీసుకెళ్లకుంటే వేలం నిర్వహించనున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూన్ 30, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 130 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ 54, హౌసింగ్ 20 దరఖాస్తులు వచ్చాయని మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 56 వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారుల దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం లభించక పోవడంతో ప్రజావాణికి దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, మీ పరిధిలో పరీక్షించ వలసిన



సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలి ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని, పరిష్కరించుటకు వీలుకాని సమస్యలను ఎందుకు పరిష్కరించ బడవో దరఖాస్తు దారునికి వివరించే ప్రయత్నం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆర్టిఐ , గ్రీవెన్స్ పెండేల్సి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫైలింగ్ లో ఫైల్స్ సర్క్యులేట్ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. వ్యవసాయ, ఆరోగ్య, విద్యా శాఖ మరియు తదితర శాఖలు శాఖ పరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నిర్ణీత గడువులోగా పనులు చేయించాలని, పనులపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేసి లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, హార్టికల్చర్ అధికారి అనసూయ, డిబిసిడివో పుష్పలత, జిల్లా విద్యా శాఖ అధికారి జ్ఞానేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# గతంలో మంజూరైన రూ.2.90 కోట్ల అభివృద్ధి పనులకు బ్రేక్

### డివిజన్ అభివృద్ధిపై దృష్టి పెట్టండి

### రూ.3కోట్లతో మంజూరైన స్టేడియం పనులను ప్రారంభించాలి

### 16వ డివిజన్ కార్పొరేటర్ - సుంకరి మనీషా శివకుమార్



గీసుగొండ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య): పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి 16వ డివిజన్ పై కక్ష సాధిస్తున్నారని డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ ఆరోపించారు.సోమవారం వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ లోని కీర్తినగర్ లో కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ప్రత్యేక చొరవతో కీర్తినగర్ కాలని అభివృద్ధి కొరకు ఒక కోటి యాభై లక్షలు,గరీబ్ నగర్ అభివృద్ధి కొరకు ఒక కోటి నలభై లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం కోసం కేటాయించి



పనులు ప్రారంభించే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. దాంతో టెండర్లు అయి పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న రోడ్లను కేవలం బీఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్ ఉన్నారనే కక్ష పూరిత వైఖరితో కాంట్రాక్టరును ఇబ్బంది గురి చేస్తూ పనులు ప్రారంభించకుండా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అడ్డు పడుతున్నారన్నారు.పక్షపాత ధోరణి వీడి త్వరగా పనులు ప్రారంభించాలని,గత ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన పనులను తిరిగి మళ్లీ శంకుస్థాపన చేస్తానని ప్రస్తుత ఎమ్మెల్యే అనుకుంటే అందుకు కూడా సహకరిస్తామని,కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలని ఇప్పుడు మాత్రం 16వ డివిజన్ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే కు హితవు పలికారు,మూడు కోట్ల రూపాయలతో శాంక్షన్ అయిన స్టేడియం పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపివేయడం జరిగిందని,ఆ పనులను వెంటనే తిరిగి ప్రారంభించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇలాంటి కక్ష సాధింపు చర్యలు వీడి అభివృద్ధి పై దృష్టి సారించాలని కోరారు.పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యేనీ సొంత పార్టీకి చెందిన తూర్పు నాయకుడు విమర్శిస్తే ఖండించలేని నాయకులు,తాము డివిజన్ అభివృధి మీద ప్రెస్ మీట్ పెడితే కౌంటర్ ప్రెస్ మీట్ లు పెట్టడంలోనే అర్ధం అవుతుందన్నారు.ఎమ్మెల్యే మీద మీకున్న ప్రేమ డివిజన్ అభివృధి మీద మీకున్న చిత్త శుద్ధి.ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ డివిజన్ పార్టీ అధ్యక్షులు పోగుల సంజీవ, గ్రామపార్టీ అధ్యక్షుడు గోరుకంటి లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి మెండు కమలాకర్, మండల మహిళా అధ్యక్షురాలు కొండా రాధ,విజయ లక్ష్మి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు,బాబు రావు, సుబోధ చారి,చంద్ర శేఖర్,బొజ్జం.తిరుపతి, వజినపల్లి.శ్రీను, చల్లా. కుమార్ ,సతీష్,కొత్తపల్లి.రాజు,దిలీప్,అశోక్,రామకృష్ణ,బొంత.రవి,ప్రశాంత్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జెన్కో సిఇ ప్రకాష్ కు వినతి పత్రాన్ని అందజేసిన

### భూ నిర్వాసితుల హక్కుల సాధన సమితి అద్యక్షులు కేసారపు రవి



మల్హర్, జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని టీఎస్ జెన్కో ఓసీపీ ఉపరితల బొగ్గు గనుల తవ్వకాల కోసం భూములు అప్పగించిన రైతులకు భూ సేకరణ సమయంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం కెటిపిపి చెల్పూర్ జెన్కో లో పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని తాడిచర్ల - కాపురం గ్రామాల భూ నిర్వాసితుల హక్కుల సాధన సమితి అద్యక్షులు కేసారపు రవి సోమవారం జెన్కో సిఇ ప్రకాష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అవసరాలకు అనుగుణంగా ఎంతో విలువైన భూములను జెన్కో కు కట్టబెట్టిన రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా అప్పటి ఏపీ జెన్కో అధికారులు ఇచ్చిన ఒప్పందం ప్రకారం జెన్కో లో పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట భూ నిర్వాసితుల హక్కుల సాధన సంఘం ప్రదాన కార్యదర్శి తాండ్ర సంతోష్ ఉన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును విమర్శిస్తే సహించం

### ఎస్సీసెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్

### మాజీ ఎంపీపీ మలహాల్ రావు

### పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్హర్, జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య : కిష్రన్రావుపల్లి అటవీ మార్గం నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు అటవీ మార్గం రోడ్డుకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శంఖు స్థాపన చేసిన విషయంలో ఆదివారం మంత్రి శ్రీధర్ బాబు పై పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం మలహార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని హనుమాన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎంపిపి చింతలపల్లి మాలహాల్ రావు మాట్లాడుతూ కిషన్ రావు పల్లి అటవీ మార్గంలో రోడ్డు విషయంలో పుట్ట మధుకర్ చేసిన వ్యాక్యలను ఖండించారు. మండల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు కు అవసరమైన నిధులు మంజూరు చేయించి, రోడ్డుకు శంకుస్థాపన చేయడం తో జీర్ణించుకోలేక పుట్ట మధు అర్ధం లేని మాటలు మాట్లాడుతున్నారని ఏద్దేవా చేశారు. రైతులకు కరెంటు సమస్యలు పరిష్కారించే దిశలో ట్రాన్సఫార్మర్ రిపేర్ సెంటర్ గురించి అవగాహనా లేకుండా మాట్లాడుతున్నా రని విమర్శించారు. కొయ్యూరు టూ తాడిచర్ల రోడ్డుకు హమ్ అనే సంస్థ కు కాంట్రాక్టు ఇచ్చారని త్వరలోనే అ సంస్థ ఆధ్వర్యంలో సర్వే చేసి రోడ్డు పనులు చేపడుతుందని అన్నారు. ఎస్సీసెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్ మాట్లాడారు. తాడిచర్ల డేంజర్ జోన్ ఇండ్ల గురించి మాట్లాడే అర్హత పుట్ట మధుకర్ కు లేదని అన్నారు. ఏఎమ్మార్ లో ఉద్యోగాలు పెట్టిస్తామని నిరుద్యో గుల దగ్గర డబ్బులు వసూలు చేసిన మీరు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను విమర్శించడమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితెల రాజయ్య, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ మండల అభివృద్ధిని అడ్డుకునే విదంగా పుట్ట మధుకర్ మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఉరుకోరు అని హెచ్చరించారు. పదేళ్ల అధికారం లో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం చెయ్యలేని ఫారెస్ట్ క్లిరెన్స్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేసి చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, పిసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ దండు రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య, ఫాక్స్ డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి రాజయ్య, మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, సబ్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, మాజీ ఎంపిటిసి తిర్రి సమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు కుంట సదానందం ముదిరాజ్,మేనం సతీష్, యువజన నాయకులు బొబ్బిలి రాజు,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# పార్టీని బలోపేతం చేయండి



## కాం(గెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్

చెన్నారావుపేట, జూన్ 30, మేజర్ న్యూస్ సూర్య :(ప్రతి మండలంలో కాం(గెస్ బలోపేతానికి పార్టీ నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కాం(గెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ సూచించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని కాం(గెస్ మండల మహిళా అధ్యక్షురాలు బండి పద్మ అధ్యక్షతన జరిగిన మండల మహిళ కాం(గెస్ పార్టీ నూతన కార్యవర్గ నియామకానికి మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా మహిళా కాం(గెస్ పార్టీ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు .ముందుగా మండలంలో నుంచి వచ్చిన పార్టీ నాయకులు ,కార్యకర్తల అభి(ప్రాయాలను తెలుసుకున్నారు. పార్టీ బలోపేతం ఏలా చెయ్యాలి.. ? మండల నాయకత్వం పైన సమాచారాన్ని తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.మండల పార్టీఅధ్యక్షుడు ,నాయకులు ,(గామ నాయకులను కలుపుకొని ముందుకుసాగాలన్నారు.మండల ,(గామ స్థాయిల్లో కమిటీ లను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక ప(త్రాలను అందజేశారు. మహిళ కాం(గెస్ బ్లాక్ కార్యదర్శిగా ధోని కమలమ్మ, ఉపాధ్యక్షురాలుగా ఉడుగుల పద్మ . లావుడియా శాంతి, (ప్రధాన కార్యదర్శిగా భూక్య మమత. అనుముల సుకన్య, కార్యదర్శులుగా దారావత్ సునీత నాగోతు శౌరి,



సహాయ కార్యదర్శులు ఉప్పునూతల లలిత ముదురు సుగుణ భూక్య సుజాత లను ఏకగ్రీవ ఎన్నుకున్నారు. ఈ కార్య(క్రమంలో (గ్రామ పార్టీ అధ్యక్షుడు తల్లపెల్లి నర్సయ్య గౌడ్,మండల ఉపాధ్యక్షుడు నాన్నెబోయిన రమేష్ యాదవ్ , సీనియర్ నాయకులు మైబూసింగ్ రథోడ్,చేవ్వ వెంకన్న, జిల్లా (ప్రధాన కార్యదర్శి తూటి పావని, బ్లాక్ కాం(గెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష , జిల్లా కోఆర్డినేటర్ కోతి మమత, సునీత, రాధిక, అనుష తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అ(ప్రమత్తంగా ఉండాలి

## డిప్యూటి డిఎంహెచ్ కొమురయ్య

వర్ధన్నపేట జూన్ 30 (మేజర్ న్యూస్ సూర్య) : వైద్యులు ఆస్ప(త్రులో అందుబాటులో ఉంటు రోగులకు మేరుగైన వైద్య సేవలు అందించాలని, సీజన్ వ్యాధుల పట్ల అ(ప్రమత్తంగా ఉండాలని జిల్లా డిప్యూటి డిఎంహెచ కోవ మరయ్య అన్నారు. సోమవారం వర్ధన్నపేట ఏరియా ఆసుప(త్రిని సందర్శించి అవుట్ పెషంట్, ల్యాబ్, ఫార్మాసి, ఇన్ పెషంట్ విభాగాల వార్డులను సూపరిడెండ్ డాక్టర్ నర్సింహస్వామితో కలిసి సందర్శించారు. రోగుల ను వైద్యసేవలు ఎలా అందుతున్నయని అడిగి తెలసుకోని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అ(ప్రమత్తంగా ఉండడంతో పాటు (ప్రజలకు వ్యాదుల పట్ల అవగహను కల్పించాలన్నారు. అవగహనే సీజనల్ వ్యాధులకు నివారణ మార్గం అన్నారు. (ప్రజలు తమ పరిశీరాలను పరిశు(భంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షకాలంలో కలుషిత నీరు (తాగి వ్యాధుల భారిన పడకుండ కాచి చల్లర్చిన తాగునీటి తాగలని సూచించారు. అనంతరం డిప్యూటి డిఎంహెచ్ ఓ కొమురయ్యను స్టాప్ అందరు కలిసి ఘనంగా సన్మానించారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హమీలు నెరవేర్చాలి

## శాంతియుత దీక్ష లో ఉద్యమకారుల డిమాండ్



మల్హార్, జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ ఉద్యమకారులకు కాం(గెస్ (ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేం(ద్రమైన తాడిచెర్లలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాంతియుత దీక్ష కార్య(క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమ కారుల ఫోరం జిల్లా (ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి (ప్రభాకర్ మాట్లాడారు. కాం(గెస్ (ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ (ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్నా తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చకుండా జాప్యం చేయడం దారుణమన్నారు. రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల కాలం పాటు తమ వృత్తులను, వ్యాపారులను పక్కన పెట్టి నేడు ఆర్థికంగా శారీరకంగా నష్ట పోయి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు (ప్రభుత్వం (ప్రత్యేక కమిటీ నియమించి ఝార్ఖండ్ తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు పెన్షన్లు బస్సు, (ట్రైన్, హెల్త్ కార్డులు తదితర వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ శాంతియుత దిక్షా శిబిరానికి బిజెపి మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు హజరై ఉద్యమకారుల దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్య(క్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యానారాయణ, జిల్లా (ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి (ప్రభాకర్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, (ప్రదాన కార్యదర్శి బండారి శంకరయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, బడితెల వెంకటస్వామి, కోం(డ్ర సారయ్య, చొప్పరి రాజు, సభాపత్ నాగరాజు నాయక్, ము(ద్రవేణి కిష్టయ్య, గడ్డం సమ్మక్క, బండారి యశోద, జునగరి పద్మ,అక్కల రాజేశ్వరి, మద్దెల విజయ, మీనుగు నాగేష్, తోకల గట్టయ్య, ఆకుల సదానందం, రేకుంట్ల గోవర్ధన్. చల్ల మొండి తదితరులు పాల్గొన్నారు.

# గుళికల యూరియా వద్దు-నానో యూరియా ముద్దు

## సాధారణ యూరియాతో పర్యావరణ కాలుష్యం

## రసాయన ఎరువులను తగ్గించాలి

## మండల వ్యవసాయ అధికారి- పి.హరి (ప్రసాద్ బాబు

గీసుగొండ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య): గుళికల యూరియాతో (గ్రీన్ హౌస్ వాయువు(నై(ట్రస్ ఆక్సైడ్) విడుదలై భూమి వేడెక్కడమే కాక వర్షపు నీటితో కలిసి జలకాలుష్యం జరిగి పర్యావరణానికి తీ(వ నష్టం జరుగుతుం దని, నానో యురియతో పంటకు మేలు జరగడమే కాకుండా ఎలాంటి కాలుష్యం జరగదని గీసుకొండ మండల వ్యవసాయ అధికారి పి.హరి (ప్రసాద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 14,000 ఎకరాలకుపైగా సాగవుతున్న పత్తి పంటకు వ్యవసాయ విశ్వవిద్యాల యం సిఫారసు చేసిన 135 కిలోల యూరియా మోతాదును 4 భాగాలూ చేసి వేసుకోవాలని,మొదటి5 రోజుల్లో 25%, తర్వాత 20-25 రోజుల వ్యవధిలో మూడు సార్లు సమాన మోతాదులో మిగతా 75% యూరియా వేసుకోవాలని సూచించారు.అలాగే వరి పంటకైతే 96 కిలోలు మూడు భాగాలూ చేసుకొని వేసుకోవాలని,వరి నాటు వేసిన 15 రోజులకు 30 కిలోలు,30 రోజులకు 35 కిలోలు, చిరు పొట్ట దశలో 31 కిలోలు వాడాలన్నారు.పైన తెలిపిన యూరియాను గుళికల రూపంలో (45 కిలోల బ్యాగ్స్) వాడటం తగ్గించి, ఇటీవల మనకు అందుబాటులోకి వచ్చిన నానో ప్లస్ (ద్రవరూప యూరియాను ఒక అర లీటర్ ఒక ఎకరానికి నేరుగా స్ప్రేయర్/(డ్రోన్ తో గాని పిచికారి చేసుకోవాలని కేం(ద్ర, రాష్ట్ర (ప్రభుత్వాలు రైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**నానో ప్లస్ (ద్రవ రూప యూరియాను వాడటం వలన లాభాలు:**

సాధారణ యూరియా తో (గ్రీన్ హౌస్ వాయువు(నై(ట్రస్ ఆక్సైడ్) విడుదలై భూమి వేడెక్కడమే కాక వర్షపు నీటితో కలిసి జలకాలుష్యం కు కూడా జరిగి



పర్యావరణానికి తీ(వ నష్టం జరుగుతుంది.అదే నానో యూరియా వాడితే 40% వరకు వాతావరణ నీటి కాలుష్యం తగ్గించవచ్చు. వరి ఆకుల పైన ఈ (ద్రవరూప యూరియా వెంటనే పూర్తిగా వ్యాప్తి అయ్యి, అత్యంత సూక్ష్మ రూపంలో ఉన్న న(త్రజని వేగంగా (గ్రహించబడి, వినియోగ సామర్థ్యం (80-90%) అత్యధికం గా ఉండి, మొక్క ఆరోగ్యవం తముగా పెరుగుదల ఉండి, సరి యైన నాణ్యమైన పంట దిగుబడు లు వస్తాయి.(అదే 45జుజ ల యూరియా బ్యాగ్ వేస్తే 40% మా(త్రమే మొక్కకు వేర్ల ద్వారా చేరుతుందని ఇక్కడ రైతులు గమనించాలి).నానో ప్లస్ (ద్రవరూప యూరియా వాడడంవల్ల నేల స్వభావం, రసాయన-జీవ వాతావరణం, మి(త్ర కీటకాలు వృద్ధి చెందడం పై ఏవిధమైన చెడు (ప్రభావం ఉండదు.న(త్రజని మొక్క వేళ్ళకు అందకుండా నేల లోపలికి ఇంకిపోయే నష్టం ఉండదు.ఇట్టి నానో ప్లస్ (ద్రవరూప యూరియాను పై రెండు పంటలేకాక మొక్కజొన్న , ఎండుమిరప, పప్పు దినుసులు ఇతర అన్ని పంటల పైన పిచికారి చేసుకొవచ్చు.కాబట్టి, పై అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రైతులు అవసరం మేరకే యూరియాను ఇతర రసాయన ఎరువులను వేసుకోవాలన్నారు.పర్యావరణాన్ని, జలాశయాలను విషపూరితము చేస్తున్న గుళికల రూపంలోని యూరియా వాడకం తగ్గించి నానో సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన యూరియాను విరివిగా వాడాలని కోరారు.శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలను రైతు సోదరులు గమనించి అర్థం చేసుకొని,సహకరించాలన్నారు.

# సహాకర భావనతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

## టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

వర్ధన్నపేట జూన్ 30 (మేజర్ న్యూస్ సూర్య): సహాకర భావనతోనే సమాజ అభివృద్ధి సాధ్యం అనే నినాధంతో సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తు తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలుపాలని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆకాంక్షించారు. సోమవారం అంతర్ జాతీయ సహాకార దినోత్సవ వేడుకల్లో భాగంగా నాబార్డు ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణంలోని డిసిసిబి, పిఏసిఎస్ కార్యాలయ ఆవరణంలో ఏ ర్పాటు చేసిన కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ సహాకార సంవత్సరం 2025 కింది ఈ వేడుకలను జరుపుకుంటున్నట్లు తెలిపారు. సహకార సంస్థల పాత్రను వాటి ప్రయోజనాలను సమాజిక ప్రభావాన్ని విశ్వవ్యాప్తంగా తెలియజేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. 2012లో మొదటి అంతర్జాతీయ సహాకార సంవత్సర వేడుకలను నిర్వహించడం జరి దని 13 సంవత్సరాల తరువాత ఈ వేడుకలను నిర్వహిస్తున్నమన్నారు. ఐక్యరాజ్యా సమితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్రం మొత్తం ఈ వేడుకలను నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. నాబార్డు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతినిధులు అంతర్జాతీయ సహాకార వేడుకల్లో పాల్గొంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తెలంగాణాలో మహిళ సహాకార సంఘాలు, స్వయం సహాయక సముహాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రైతు బందు, రైతుబీమా వంటి పథకాలు సహాకర సంస్థల సహాకారంతో సమర్థవంతంగా అమలు అవుతున్నాయన్నారు. ఆనంతరం రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన రైతు చిర్ర వేణుకు డిసిసిబి వర్ధన్నపేట శాఖ నుంచి రూ.27లక్షల రూపాయాల వాహాన రుణం కింద మంజూరు అయిన ఆర్వేస్టర్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సిఈవో వజీర్సుల్తాన్, నాబార్డు డి డిఎం రవి, వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖాన్న, డిసిసిబి డిజిఎం అశోక్, ఏజిఎంలు గోట్టం స్రవంతి, మధు, రాజు, బ్రాంచ్ మేనేజర్లు సమత, బద్రునాయక్, బ్యాంక్ సోసైటి ఉద్యోగస్తులు, పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.










# ఎమ్మెల్యే నాగరాజును విమర్శించే నైతికహాక్కు మాజీమంత్రి ఎర్రబెల్లికి లేదు

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి



వర్ధన్నపేట జూన్ 30 (మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట నియోజవకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును విమర్శించే నైతకత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావుకు లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యానారయణతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ దగకోరు రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ ఎర్రబెల్లి దయాకర్రావునే అని విమర్శించారు. దయాకర్రావు చరిత్ర అందరికి తెలుసునని రేషన్ బియ్యం అమ్ముకోని దందాలు చేసిన దయాకర్రావు ఎమ్మెల్యే నాగరాజు మీద అనుచిత వాక్యలు చేస్తే ఉరుకునేది లేదని అన్నారు. ఎమ్మెల్యే నాగరాజుపైన చేసిన వాక్యలు పూర్తి అవస్తవమని తప్పుడు మాటలు మాట్లాడడంలో దయాకర్రావు మొదటి స్థానంలో ఉంటాడని సిగ్గుమాలిని మాటలు మాట్లాడితే ఖబార్డర్ అని హెచ్చరించారు. ఫోన్ట్యాపింగ్లో త్వరలో దయాకర్ జైల్కు వెళ్లడం ఖాయమన్నారు. దంయాకర్రావును గ్రామగ్రామాన అండుకుంటామని, ప ర్వతగిరి నుండి సైతం తరిమెస్తామని మండిపడ్డారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పోశాల వెంకన్నగౌడ్, శ్రీపాది సతీష్, నాంపెల్లి యాదగిరి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అక్బర్, ఎస్సీసెల్ మండల అధ్యక్షు డు మల్లేపాక సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కన్నాయిగూడెంలో పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

కన్నాయిగూడెం, జూన్ 30(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పర్యటించారు. చింతగూడెం, బుట్టాయిగూడెం, దేవాదుల, లక్ష్మిపురం గ్రామాల్లో నూతన వధూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వీల్ చైర్ కొని బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, కావిరి చిన్ని కృష్ణ, తాడూరి రఘు, మల్లారెడ్డి, కూనూరు అశోక్, మండల నాయకులు పూజారి కిషోర్, మఠం వెంకటేష్, చిలుముల రాంబాబు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య, యూత్ నాయకులు నరెడ్ల అశోక్,సీనియర్ నాయకులు తొంగలి రాంబాబు, జగన్, కావిరి నర్సింహారావు, జనగాం రవీందర్, కావిరి సంతోష్, జనగాం లక్ష్మిపతి మరియు మండల నాయకులు పాల్గొన్నారు.











## బాధిత కుటుంబానికి మాజీ జడ్పిటిసి చేయూత

జఫర్ గడ్, జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తిమ్మంపేట గ్రామంలోగత పది రోజుల క్రితం ఇల్లందుల నాగరాజుఅప్పుల బాధకు తట్టుకోలేక,మానసిక వేదనకు కృంగిపోయి, ఆత్మహత్య చేసుకుని మరణించడంతో సోమవారం వారి కుటుంబ సభ్యులను తాజా మాజీ జెడ్పిటిసి ఇల్లందుల బివి శ్రీనివాస్ వారికుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియపరచి, దశదినకర్మ కార్యక్రమానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో యూత్ నాయకులు, ఇల్లందుల విజయ్, ఇల్లందుల పరమేష్, ఇల్లందుల సంతోష్, అజయ్, కృప, గుండె శ్రీకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మల్లారం గ్రామ కమిటీ ఎన్నిక



మల్హర్, జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని మల్లారం గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ మలహార్ రావు మండల అధ్యక్షులు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ, సీనియర్ నాయకులు మంతెన సమ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో మల్లారం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మంత్రి రాజేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా మారపాక రాజసమ్మయ్య, పులిగంటి సంతోష్, ప్రధాన కార్యదర్శిగా మంథని లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా మంతెన జస్వంత్, కోశాధికారిగా మంతెన నవీన్, గౌరవ అధ్యక్షులుగా మంథని సమ్మయ్య, కాశిపేట మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా మంత్రి సమ్మయ్య, మంతెన లింగయ్య మంథన సదువలి, సంపత్, మంతెన మధుకర్, కలువల లింగయ్య తదితరులను ఎన్నుకున్నారు.

# పదవీ విరమణతో కొత్త జీవితానికి నాంది పలకాలి



### సమాజసేవ దేశ సేవ కుటుంబంతో మమేకం కావాలి
### ఎస్పీ శబరిష్ వెల్లడి
### పదవి విరమణ పొందిన ఉద్యోగులకు
### ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 30 (మేజర్ న్యూస్): ఉద్యోగ బాధ్యతల్లో మునిగిపోయి వ్యక్తిగత జీవితాలను పూర్తిగా అనుభవించలేని వారికి ఉద్యోగ విరమణ తో కొత్త జీవితానికి నాంది పలకాలని జిల్లా ఎస్పీ శబరిష్ సూచించారు. సోమవారం పోలీస్ శాఖలో తమ సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేసిన ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ ఎం.రవీందర్, ఎన్.కనకయ్య, ఏఆర్ఎస్ఐ కె.సుబ్బరాయుడు, సీసీఎస్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఏ.రామకిష్టయ్య, పిసిఆర్ నందు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ చుక్కయ్య లకు జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లా ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి మాట్లాడుతూ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ ఎం.రవీందర్, ఎన్.కనకయ్య, ఏఆర్ఎస్ఐ కె.సుబ్బరాయుడు, సీసీఎస్ నందు విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఏ.రామకిష్టయ్య, పిసిఆర్ నందు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ చుక్కయ్య లు పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవలందించి సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ విభాగంలో



సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం వారి వృత్తికే, కాని వారి వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు డి.ఎస్.పి రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐ లు స్వామి, సంతోష్, తిరుపతి, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# సేఫ్టీ మోకులను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

### తెలంగాణ గౌడ సంఘం
### జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్



భూపాలపల్లి రూరల్ జూన్ 30 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేఫ్టీ మోకులను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఎస్ఎం కొత్తపల్లి శివారు సోలిపేట తాటివనంలో సోమవారం వివిధ గ్రామాలకు చెందిన 150 మంది గీత కార్మికులకు సేఫ్టీమోకులను శ్రీపతి ప్రభాకర్ గౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉన్న మోకులతో గీతా కార్మికులు తాటి చెట్లు ఎక్కుతున్నప్పటికీ ప్రమాదవశాత్తు జారి కింద పడుతుండడంతో, ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రమాదాలను నివారించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు సేఫ్టీమోగులను అందజేయడం జరుగుతుందన్నారుఇందులో భాగంగా మూడో విడత జిల్లాకు 150 సేఫ్టీ మోకులు రాగా, సోలిపేట తాటివానంలో బీసీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారుల సమక్షంలో సేఫ్టీ మోకులు అందించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు గాను ఈ సేఫ్టీ మోకులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, ఎక్సైజ్ శాఖ ఎస్సు రబ్బాని, ఎస్ ఎం



కొత్తపల్లి గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు ఆరెల్లి రఘుపతి గౌడ్, ఉమ్మ గాని తిరుపతి గౌడ్, ముక్కెర భాను గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మికులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి ఇదే గోస

## వీఆర్ఏల ముందస్తు అరెస్ట్



మరిపెడ,జూన్ 30,మేజర్ న్యూస్(సూర్య):వారసత్వ ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ఉద్యోగులు హైదరాబాద్ లో తమ నిరసన తెలియజేసేందుకు కార్యచరణ చేపట్టగా ప్రభుత్వం వీఆర్ఏలను ముందస్తు అరెస్ట్ చేయటం సరి కాదని మరిపెడ వీఆర్ఏ నాగరాజు అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్న తమను అరెస్ట్ చేయడం సమంజసం కాదని పోలీస్ స్టేషన్లో వెల్లడించారు. గత ప్రభుత్వాలతోమని క్రమబద్ధీకరణ చేస్తాయని హామీలు ఇచ్చి విస్మరించారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమకు పరిష్కారం దొరుకుతుందనుకున్నామని నెలలు గడుస్తున్న సమస్యను పట్టించుకోకపోవడంతో నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని వారసత్వ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారు షేక్ బాబా సునుకు నాగయ్య తదితరులు ఉన్నారు

## దాతృత్వాన్ని చాటుకున్న సంకా బద్రి నారాయణ..





మహబూబాబాద్ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ మండలంలోని మాధవాపురం గ్రామ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పి ఆర్ టి యు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సంకా బద్రి నారాయణ తన పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వలబోజు స్నేహలత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తోడుసు వీరలక్ష్మి లకు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా 50 వేల రూపాయల చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ తన సహాయ, సహకారాలు పాఠశాలకు ఎల్లప్పుడూ ఉంటాయని, విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం సంకా బద్రి నారాయణని బంగారు ఉంగరం, శాలువా తో ఘనంగా సన్మానించి వారితో ఉన్న అనుబంధాన్ని, అనుభవాలను పంచుకున్నారు.ఏ ఏ పి సి చైర్మన్ వీరలక్ష్మి మాట్లాడుతూ తమ గ్రామ పాఠశాలను యుపిఎస్ నుండి ఉన్నత పాఠశాల గా ఉన్నతీకరణ కొరకు తీవ్ర కృషి చేసి హైస్కూల్ గా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబు రెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, మమత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.





**- విద్యుత్ సౌకర్యం కోసం డిడి కూడా కట్టిన**

**- అధికారులు చొరవ తీసుకొని న్యాయం చేయాలి**

**- విద్యుత్ కోసం రాంపురం రైతు మల్లయ్య ఆవేదన**

మరిపెడ,జూన్ 30,మేజర్ న్యూస్(సూర్య):వ్యవసాయంపై ఆధారపడి తన కుటుంబాన్ని పోషించుకుంటున్న తనకు కరెంటు కష్టాలు ఉన్నాయని, కులం తడవాలంటే బోరు మోటార్ కు కరెంట్ అవసరం కానీ విద్యుత్ సదుపాయం లేక నీళ్ల తరబడి నీటికి ఇబ్బందులు పడుతున్నామని బాధిత రైతు చింతపల్లి మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మరిపెడ మండలంలోని రాంపురం గ్రామంలో తన వ్యవసాయ క్షేత్రం వద్ద తన గోడను వెల్ల బోసుకున్నాడు.గ్రామ రెవెన్యూ పరిధిలో తనకు ఆరు ఎకరాల పొలం ఉందని, సదరు పొలానికి బోరు మోటారు ద్వారా సాగునీరు అందిస్తున్నామన్నారు.కానీ బోరు మోటర్ ఉన్న విద్యుత్ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నానని,కరెంటు కోసం విద్యుత్ శాఖకు సంబంధిత ప్రతిపాదనకు సంబంధించి రూపాయిల 65000 డిడీ కూడా తీశానని తెలిపారు.కానీ పక్కగేట్టున ఉన్న రైతు ఉపేందర్, అవతల పక్క ఉన్న మిగతా రైతులు సహకరిస్తేనే తన పొలానికి విద్యుత్ వస్తుందని దయచేసి అందరూ సహకరించాలని కోరారు. నార్మల్ ఎండుతున్న క్రమంలో పక్క ఫోటో నుంచి గతంలో ఉన్న 11 కేవీ లైను మీదుగా కరెంటు లైన్ తీసుకోగా సదరు వ్యక్తి నా స్టార్టరు వైరు కోసుకొని వెళ్లారు.ఈ విషయమై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది.అయినా తన సమస్యకు పరిష్కారం లభించడం లేదని, సంబంధిత శాఖల అధికారులు స్పందించి తన పొలానికి అవసరమయ్యే విద్యుత్ సౌకర్యాన్ని అందించాలని అందుకు కావలసిన డిడిలను కూడా చెల్లించానని వాపోయారు. విద్యుత్ సౌకర్యం కల్పించని పక్షంలో కారణాలు మనకు మరణమే శరణమని తన ఆవేదన మీడియా ముఖంగా వెళ్లబోతున్నాడు.

## రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలి...



ఎమ్మెల్యే డా' మురళి నాయక్

మహబూబాబాద్ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య) వానకాలం ను దృష్టి లో పెట్టుకొని కేసముద్రం మండలం లోని అన్నారం గ్రామంలో అండర్ బ్రిడ్జి మరమ్మతులకు సంబంధించిన పనులు చేయాలని, మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో రైలు గేట్ మూసివేయడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దీనికి శాశ్వత పరిష్కారంగా రైల్వే అండర్ బ్రిడ్జి ను ఏర్పాటు చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళీ నాయక్ రైల్వే డి ఆర్ ఎం భారతీష్ కుమార్ జైన్ ను కోరారు. సోమవారం
హైదరాబాద్ రైలు నిలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ రైల్వే స్టేషన్ నుండి దూర ప్రాంతాలకు ప్రజలు భారీగా వెళు తుంటారు కావున సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్ళు జి టి,ఏపీ ఎక్స్ ప్రెస్, వందేభరత్, రప్తిసాగర్, హింసాగర్ ,సంఘమిత్ర వంటి రైళ్ళు నిలపాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించి, మహబూబాబాద్ లో హాల్ట్ చేయడానికి అనుమతికి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.వానాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకూ రైల్వే సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు.
ఎమ్మెల్యే వినతికి ఆయన స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు.

## మైసమ్మ తల్లి గుడికి స్లాప్ ప్రారంభోత్సవం



ఏనుమాముల, జూన్ 30, నగరంలోని 14 వ డివిజన్ ఏనుమాముల ముసలమ్మ కుంట ఫేస్ వన్ గ్రామంలో మైసమ్మ తల్లి గుడి స్లాప్ ప్రారంభోత్సవ సందర్భంగా ముసలమ్మ కుంట ఫేస్ వన్ డెవలప్ కమిటీ అధ్యక్షుడు కా శెట్టి కమలాకర్ పిలుపు మేరకు సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ వెళ్లి సందర్శించారు. ఈ సందర్భంగా వారికి డెవలప్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి చేరి రాధాకృష్ణ, సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు త్రికోవెల శీను కాలనీలో ఇంకా అభివృద్ధి పనులు ఎక్కువ చేయాలని అన్నారు. డెవలప్మెంట్ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సహాయ కార్యదర్శులు కోశాధికారి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# నవోదయ విద్యాలయం కావాలి



జనగామ టౌన్. జూన్ 30(సూర్య):-జనగామ నియోజకవర్గానికి నవోదయ విద్యాలయం కావాలని గ్రీవెన్స్ సెల్ జనగామ కలెక్టర్ దరఖాస్తు నాగరత్న సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బీర్రు . ఇస్తారీ ఇవ్వడం జరిగింది. నవోదయ విద్యాలయం కలెక్టర్ సార్ ప్రపోజల్ పంపించినారని నవోదయ విద్యాలయం వలన జనగామ జిల్లాలో ఎడ్యుకేషన్ ఎంతో అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా నిరుపేద విద్యార్థులకు ఇతర జిల్లాలకు వెళ్లకుండా జనగామ జిల్లాలోని మంజూరు అవుతే ఎంత బాగుంటుందని తెలిపారు.

## పెద్ద చెరువు కాల్వల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి.

**-సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.**





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూన్ 30.బయ్యారం పెద్ద చెరువు కాలువల మరమ్మతు విషయంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య,సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు విమర్శించారు.మండలంలోని బయ్యారం పెద్ద చెరువు కాలువలను రైతులతో కలిసి కోటగడ్డ సమీపంలో తునికి కాల్వను సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ కాల్వలకు గండ్లు పడి కాల్వలలో పిచ్చి చెట్లు గడ్డి పెరిగి నీళ్ళు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు.వర్షాలకు ముందే గండ్లు పూడ్చాల్సిన బాధ్యతను అధికారులు విస్మరించారని,ఇప్పుడు వర్షాలు పడటంతో కాలువలలో నిలువెత్తు పిచ్చి చెట్లు,గడ్డి పెరిగి కాలువలు అడవిలా తయారయ్యాయని అన్నారు.రైతులు,రైతు సంఘాల నాయకులు కాలువల మరమ్మతుల విషయమై పదే పదే అధికారులను కలిసి మొరపెట్టుకుంటున్నా, ఆందోళనలు చేస్తున్నా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు.వర్షాలకు ముందే చేయాల్సిన కాల్వల పనులు సకాలంలో చేయకుండా చెరువు అలుగు పడి కాల్వల నిండా నీరు చేరిన తర్వాత జేసీబీలతో పనులు చేయటం వలన ఎలాంటి ఉపయోగం వుండదన్నారు. ఇప్పటికైనా వెంటనే కాల్వలలో కలుపు మందు పిచికారీ చేయించి,గండ్లు పూడ్చాలని వారు డిమాండ్ చేశారు.ఏప్రిల్ మే నెలల్లో ఉపాది హామీ పథకంలో కాల్వల పనులు చేసి వుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదని, ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు నూతక్కి భూషణ్ రావు,మాధంశెట్టి నాగేశ్వరరావు,నూతక్కి మధుసూధనరావు,గోగినేని రాజబాబు,నంబూరి రామకృష్ణ,బ్రహ్మానందం, వేములపల్లి రాజు,నర్సింహారావు,శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే ఔషధం...డాక్టర్ రవి రాథోడ్




మహబూబాబాద్, జూన్.30 మేజర్ న్యూస్ (సూర్య)సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండటమే ఔషధంగా పనిచేస్తుందని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.సోమవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఎపిడమిక్ సెల్ 9441471624 ను ప్రారంభించారు. జిల్లా ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంచుట కోసం ఈ సెల్ నెంబర్ ఉపయోగపడుతుందన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున పరిసరాలలో పరిశుభ్రత లోపించడం,త్రాగునీరు కలుషితం కావడం,దోమలు వృద్ధి చెందటం తదితర కారణాలతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తుంటాయన్నారు. దీని ద్వారా ప్రజలు జ్వరం బారిన పడి ఆసుపత్రులకు పరిగెడుతుంటారు వారికి కావలసిన సమాచారం ఈ సెల్ నెంబర్ ద్వారా అందుతుందన్నారు. వ్యాధుల బారిన పడకుండా పాటించాల్సిన పద్ధతులు, దోమల వృద్ధిని అరికట్టేందుకు, అవి కుట్టకుండా రక్షణ చర్యలు చేపట్టి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా ఇళ్లలో దోమల నియంత్రణ పద్ధతులు పాటించాలని, నీరు నిల్వ ఉండకుండా ఇళ్లలోని పనికిరాని గుంతలను పూడ్చాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో కంప చెట్లను పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. నీటి నిల్వ పాత్రలపై మూతలు ఏర్పాటు చేసుకోవాలని, లార్వా వృద్ధి చెందకుండా వాడిపడేసిన ఆయిల్ బాల్స్ ను మురికిగుంటలలో వేయాలన్నారు.వారానికి ఒకసారి నీటి నిలువలను మారుస్తుండాలని, ఈ పద్ధతులు పాటించడం వల్ల జిల్లా ప్రజలు వ్యాధుల బారిన పడకుండా కొంతవరకు నియంత్రించవచ్చునని అన్నారు. జిల్లా ప్రజలకు వైద్య ఆరోగ్య సమాచారం కోసం 24 గంటలు ఈ సెల్ అందుబాటులో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, కొప్పు ప్రసాద్, అంచూరి పురుషోత్తం, కె ఎల్ ఎన్ స్వామి, వోబ్లిశెట్టి రామకృష్ణ, అనిల్ ,శ్రీనివాస్ ,లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



**బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్**

**ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నిలువునా ముంచిన కాంగ్రెస్**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి**

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**

దేవరుప్పుల జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య):త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పల్లా సుందర్ రాంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నిలువునా ముంచిందని విమర్శించారు. ఏ వర్గం కూడా ఆనందంగా లేదని ఆయన అన్నారు. బోగస్ హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మండలంలోని ఎంపీటీసీ గ్రామాల పరిధిలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ.. కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ శ్రేణులను బలపర్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలువాలని అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా సమన్వయంతో పని చేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ డిసిసి మాజీ చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్ ఎంపీటీసీ పరిధి ఇన్చార్జ్ మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్ మాజీ మండలాధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి బీఆర్ఎస్ మండలం ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు జోగు సోమనసయ్య ఆలకుంట్ల యాదగిరి జేరిపోతుల సాయిలు మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు ఈదునూరి నరసింహారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు లొడంగి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి జోగు ఐలుమల్లు తోటకూరి కిష్టయ్య తోటకూరి దశరథ గోలి ఉప్పల్ రెడ్డి కారుపోతుల బిక్షపతి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అక్రమ అరెస్ట్ ను ఖండించిన తాత గణేష్.




బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూన్ 30.సీతారామ ప్రాజెక్టు నీళ్ళు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు ఇల్లందు నియోజక వర్గం నుండి చలో పూసుగూడెం నిరసన కార్యక్రమానికి తరలివెళ్లిన ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకుడు సిలివేరి సత్యనారాయణతో కలిసి సీతారామ పంప్ హౌస్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఖమ్మం జిల్లాకు నీళ్లను తరలించకపోయే దౌర్జన్యాన్ని నిరసిస్తూ భద్రాది కొత్తగూడెం జిల్లాకు నీళ్లు అందజేయాలనే పుసుగూడెం పంప్ హౌస్ వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండా ప్రధానం చేసే కార్యక్రమాన్ని మధ్యలో అడ్డుకొని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడంపై బయ్యారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ తీవ్రంగా ఖండించారు.

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి దయానంద్ కు పితృవియోగం సంతాపం తెలిపిన డోర్నకల్ టిఎస్ యుటిఎఫ్



డోర్నకల్ జూన్ 30: మేజర్ న్యూస్ (సూర్య)మరిపెడ మండలానికి చెందిన జనవిజ్ఞానవేదిక రాష్ట్రకార్యదర్శి లింగంపల్లి.దయానంద్ తండ్రిగారైన బిక్షపతి ఆదివారం మృతి చెందడంతో సోమవారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి,జిల్లా కమిటీసభ్యులు అబ్దుల్ అజీజ్ , సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు,రాములు మండల కార్యదర్శి ప్రభాకర్ సోమవారం ఎల్లంపేట గ్రామంలో బిక్షపతి భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంభసభ్యులకు సానుభూతిని,సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా జనార్దనాచారి మాట్లాడుతూ భిక్షపతి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని,ఈ ప్రాంతంలో ఎన్నో ప్రజాచైతన్య కార్యక్రమాలు నిర్వహించారని, అంతే కాకుండా స్వతహాగా కళాకారుడు కావడంతో ఎందరో శిష్యులను,కళాకారులుగా నాయకులుగా తయారుచేశారని వారి మరణం తర్వాత కూడా తన పార్థివ శరీరాన్ని వైద్య విద్యార్థుల కోసం కేటాయించడం అతని సామాజిక స్పృహకు నిదర్శనమని నేటి యువతరానికి ఆదర్శవంతుడని,వారి ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ సభ్యులు మంగు,గోవర్ధన్,మధుకర్,నవీన్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# గణిపాక కట్టమ్మ మరణం తీరని లోటు



**- కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

ఏనుమాముల, జూన్ 30, మేజర్ న్యూస్ సూర్య, గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన గణిపాక కట్టమ్మ మృతి చెందగా సోమవారం 14 డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుమారులు దావీద్ , సాల్మన్ కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కట్టమ్మ మరణం కలిచి వేసిందని మొగిలిచర్ల గ్రామంలో ఆమె జ్ఞాపకాలు చిరకాలం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో సౌరం రాజు (హెచ్ వై డి) సౌరం మాణిక్యం, సౌరం అలీబాబు, సౌరం జయకర్, సౌరం చిన్ని, సౌరం అభిలాష్, తదితరులు పాల్గొన్నారు

# ముల్కనూర్ సహకార సంఘం దేశానికే ఆదర్శం



**సహకార సంఘం బలోపేతానికి మరింత కృషి**

**39వ సారి అధ్యక్షుడిగా**

**అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రమాణ స్వీకారం**

భీమదేవరపల్లి, జూన్ 30(మేజర్ న్యూస్ సూర్య):సహకార రంగంలో ప్రఖ్యాతిగాంచిన ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం దేశానికే ఆదర్శమని సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. సంఘం లో ఇటీవల ఐదు డైరెక్టర్ స్థానాలకు ఎన్నికలు ఏకగ్రీవమైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం సంఘ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అధ్యక్షుడిగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గజ్జి వీరయ్యను పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కోదండరాములు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులతో ప్రమాణస్వీకారం చేయించారు. 39వ సారి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1987 నుంచి ఇప్పటివరకు ప్రవీణ్ రెడ్డి అధ్యక్షుడిగా ఎన్నికవుతూ వస్తున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం సహకార సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాశీ విశ్వనాథ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఏకగ్రీవంగా ఎన్నుకొని అధ్యక్షుడిగా మళ్లీ బాధ్యతలు అప్పగించినందుకు సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సమిష్టి నిర్ణయాలతోనే సహకార సంఘం అభివృద్ధి పథంలో




నడుస్తుందన్నారు. సహకార సంఘం సభ్యుడికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. 1956 లో స్థాపించబడిన ముల్కనూర్ సహకార సంఘం నేడు 400 కోట్ల వ్యాపారం చేస్తూ సహకార రంగంలో పేరుగాంచిందన్నారు. దీని వెనక సభ్యుల కృషి మరువలేనిది అన్నారు. ఎన్నో ఇబ్బందులు, ఒత్తిళ్లు అధిగమిస్తూ ఈ స్థాయికి చేరుకున్నామని గుర్తు చేశారు. సహకార సంఘం బలోపేతానికి సభ్యులు మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బొల్లంపెల్లి కుమారస్వామి, గనవేన శ్రీనివాస్, గుర్రాల భాస్కర్ రెడ్డి , కాసిరెడ్డి వసంత, ఆంబాల రాములు, బేల కనకమ్మ, కర్రె మహేందర్, కంది రవీందర్ రెడ్డి, మండ శ్రీనివాస్, చవ్వల్ల బుచ్చయ్య, ఈర్ల మూగయ్య, గుగులోతు భాశు, బొల్లపెల్లి వీరారెడ్డి, జీఎం మారుపాటి రాంరెడ్డి, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్వేతార్కలో స్కంద పంచమి పూజలు



కాజీపేట జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య) స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో స్కంద పంచమి పురస్కరించుకొని దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి విశేష అభిషేక క్రతువుని స్వయంగా నిర్వహించారు. శ్వేతార్క దేవాలయ పరిపాలన నిర్వహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ అభిషేక క్రతువుని నిర్వహించారు. దేవాలయ అర్చకులు శివం దువేది అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి స్వామి వారి అనుగ్రహాన్ని పొందారు. దేవాలయ ఇంచార్జ్ తుమ్మ శ్రీనివాస్ నేత్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ అన్నదానం నిర్వహించారు.

## ఉద్యోగ విరమణ చేసిన ఏఎస్ఐ కి సత్కారం



భీమదేవరపల్లి, జూన్ 30(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న సంపత్ రెడ్డి సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి దంపతులను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ సన్ ప్రీత్ సింగ్ శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో సంపత్ రెడ్డి సుదీర్ఘ కాలం పాటు, అంకితభావంతో సేవలందించి ప్రజల మన్ననలు పొందారు.

## యువత డ్రగ్స్ కు బానిస కావద్దు...
## స్టేషన్ ఘనపూర్ ఎస్సై వినయ్ కుమార్




స్టేషన్ ఘనపూర్, జూన్30,మేజర్ న్యూస్(సూర్య):పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్ అధ్యక్షతన డిప్యూటీ తాసిల్దార్ సంధ్యారాణి ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలపై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై వినయ్ కుమార్ పాల్గొని గ్రామ యువతను ఉద్దేశించి మాట్లాడారు.
మనదేశంలో ఎక్కువ శాతం జనాభా యువతేనని పేర్కొన్నా రు.అలాగే దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని యువత సన్మార్గంలో నడవాలని అన్నారు. డ్రగ్స్ కు బానిసలై యువత తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీకాంత్,గ్రామ పెద్దలు నాగరబోయిన యాదగిరి,జోగు యాకయ్య,రాజు,కుమార్,శ్రీను, వినయ్,రాజు,ప్రశాంత్,ఎల్లయ్య,యాదగిరి,యేసు,రవి గ్రామ ప్రజలు,గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు గిరిజనులకు వరం




### అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ భానోత్ రూపదేవి

దేవరప్పుల జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య):కేంద్ర ప్రభుత్వం గిరిజనుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, కేంద్ర ప్రభుత్వ పథకాలు గిరిజనులకు ఓ వరమని అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్ బానోత్ రూపాదేవి పేర్కొన్నారు. సోమవారం దేవరుప్పుల మండల పరిధి ధర్మపురం గ్రామ పంచాయతీ ఆవరణలో స్థానిక తహసీల్దార్ ఆడెపు అండాలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో వారు మాట్లాడారు. దర్తీ అభ భగీదారి అభియాన్ పథకంలో భాగంగా అర్హులైన గిరిజనులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ధ్యేయంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రధానమంత్రి దర్తీ అభ భగీదారి అభియాన్ పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఆధార్ కార్డుల రిజిస్ట్రేషన్లు, బ్యాంకు ఖాతాలు తెరవడం, కొత్త గ్యాస్ కనెక్షన్లు, కిసాన్ కార్డులు, ఆయుష్మాన్, ఆరోగ్య, రేషన్, ఉపాధి హామీ జాబ్ కార్డులు తదితర సేవలు అందించనున్నట్లు చెప్పారు. అర్హత కలిగి కేంద్ర ప్రభుత్వ పథకాలలో ఇంకా ప్రయోజనాలు పొందని లబ్ధిదారులు ఈ పథకాలకు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు అమరేందర్, బండ మధు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ తరుణ్ మెడికల్ ఆఫీసర్ రవితేజ ఏఈవో సంతోష్ పంచాయతీ కార్యదర్శులు బి.వెంకటేశ్వర్లు పి. సంతోషిని ఆర్. ఉపేందర్ బి. మధు సిఎఫ్ఎల్ బ్యాంకు కౌన్సిలర్ రవివర్మ స్వాతి ఏఎన్ఎం శ్రీదేవి ఆశ కార్యకర్త రమా అంగన్వాడి టీచర్ పద్మ ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోతు మోహన్ లాల్ ధర్మపురం క్లస్టర్ సంబంధించిన అంగన్వాడీ టీచర్లు ఆషా వర్కర్లు వివోఏ లు గ్రామ పంచాయతీ సిబ్బంది,గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా ప్రభుత్వంలో కూడా ఉద్యమకారుల కన్నీళ్లు




**- కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులకు తప్పని తిప్పలు**
**- ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట శాంతియుత దీక్ష**
**- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ - కత్తి రమేష్**

కమలాపూర్ జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య :- నీళ్లు నిధులు నియామకాల కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటే ధ్యేయంగా అంగి లాగులు వేసుకునే పిలగాని దగ్గర నుండి విశ్వవిద్యాలయాల్లో చదివే విద్యార్థుల వరకు రోడ్డెక్కి ముక్తకంఠంతో జై తెలంగాణ నినాదాలతో హొరెత్తించారు. ఆంధ్ర పాలకులకు ముచ్చెమటలు పట్టేలా వినూత్న కార్యక్రమాలతో తెలంగాణ ప్రజానీకం గొంతెత్తింది. అడుగడుగున అప్పటి ప్రభుత్వ ప్రజాప్రతినిధులను అడ్డుకుంటూ కంటిమీద కునుకులేకుండా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని ఎన్నో కళలు కంటూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు నిర్వహించారు. తెలంగాణ వస్తె రాబోయే తరం అయిన బాగుపడుతుందని భావించిన విద్యార్థి శ్రీకాంతచారి,కానిస్టేబుల్ కిష్టయ్య,సిరిపురం యాదయ్య,సాయి కుమార్ యాదవ్,ఇషాంత్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి వంటి వారు చావు ముద్దాడారు. అలా ఉద్యమం తీవ్రతరం అయి ఢిల్లీ మెడలు వంచి సాధించుకున్న తెలంగాణ లో మొదటి ముఖ్యమంత్రి గా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఉద్యమకారుడు సీఎం అయ్యాడు కదా మా భవిషత్తు లు మారుతాయి ఉద్యోగాలు వస్తాయని నీళ్లు నిధులతో తెలంగాణ అభివృద్ధి లో పరినవిల్లుతుందని ఆశించారు ఉద్యమకారులు. కానీ అందుకు భిన్నంగా ఎన్నికల సమయం లో ఉద్యమకారులకు,తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ ఇది సరైంది కాదు అని ప్రశ్నించిన ఉద్యమకారులను ఎందరినో అప్పటి సీఎం కేసీఆర్ అణిచివేశారు. ఉద్యమకారుల ఉసేలేకుండా చేయాలని చూశారు. అయ్యా బాంచన్ అన్న వారికి ఏదో ఒక పదవి ఇచ్చి మూలన కూర్చోబెట్టారు. గత పదేళ్లలో గొంతును నొక్కిపడేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉద్యమకారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన ఇప్పటివరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ఊసే లేదని వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. కమలాపూర్ మండల ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట శాంతియుత దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ మాట్లాడుతూ ఉద్యమకారులకు చేసిన ద్రోహానికి కేసీఆర్ ను గత ఎన్నికల్లో బొంద పెట్టారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణిలో ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇస్తామన్న 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం, పెన్షన్, హెల్త్ కార్డుల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల కోశాధికారి తుమ్మ శోభన్, ఉద్యమకారులు నకిర్త ఓదేలు, ఎండి సలీం, వల్లంపట్ల నరసయ్య, ముప్పు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మూడవ మహాసభలు జయప్రదం చేయండి

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి**



కురవి,జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కురవిలో జూలై 5, 6 తేదీల్లో నిర్వహించబోయే సిపిఐ జిల్లా 3వ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ..,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ ఘన చరిత్ర కలిగిన పార్టీ 1925 డిసెంబరు 26న కాన్పూర్ లో స్థాపించబడిన భారత కమ్యూనిస్టు పార్టీకి ఈ ఏడాది తో వందేళ్లు పూర్తి అవుతున్నదని తెలిపారు. సింగారు వేలు చిట్టియార్ కార్యదర్శి గా ఘాటే అధ్యక్షుడిగా తొలిసారిగా కాన్పూర్లో ప్రారంభమైన భారత కమ్యూనిస్టు పార్టీ సోషలిజం స్థాపనే ధేయంగా కష్ట జీవుల రాజ్యము రావాలనే లక్ష్యంతో ప్రారంభించబడినది అని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు భారత దేశంలో అనేక పోరాటాలు చేసిన ఘనత సీపీఐ పార్టీ కి ఉంది. సిపిఐ పోరాట ఫలితంగా దేశంలో అనేక చట్టాలు వచ్చాయని, బ్యాంకుల జాతీయము, వెట్టిచాకిరి విముక్తి రాజ భరణాల రద్దు, శివాయ జమా చట్టం, భూసంస్కరణ చట్టం, ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టాలే కాకుండా ప్రజలకు అనుకూలమైన అనేక చట్టాలు రావడంలో కీలక పాత్ర పోషించింది సిపిఐ పార్టీ అని తెలిపారు. స్వతంత్ర పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర ప్రముఖమైంది, ఎందరో కమ్యూనిస్టు నాయకులను స్వాతంత్ర ఉద్యమంలో బలి దానం కావడం జరిగింది అన్నారు. దున్నేవాడికే భూమి కావాలని జమీందారీ జాగీర్దారి వ్యవస్థ పోవాలని భూస్వాముల వద్ద వందల వేల ఎకరాలు కేంద్రీకరించడం సరికాదని, ఆ భూములు పేదలకు పంచాలని సిపిఐ జరిపిన పోరాట ఫలితంగానే భూ సంస్కరణ చట్టం వచ్చిందని తెలిపారు. నైజాం నవాబుల దుష్ట పాలన నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేసి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచినటువంటి పోరాటం చరిత్రలో నిలిచిపోయిన సువర్ణ ఘట్టం అని తెలిపారు. అంటరానితనం, సాంఘిక దురాచారాలు, సాంఘిక దౌర్జన్యాలు, పెత్తందారీ విధానాలు అంతం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ.., నిత్యం ప్రజల పక్షాన నిలబడి, కార్మికుల, కర్షకుల, కష్టజీవుల సమస్యలపై ఎనలేని పోరాటాలు చేయడం జరిగిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆంగ్లేయుల పాలనలోనూ స్వతంత్రం వచ్చిన తరువాత కూడా అనేక కష్టాలను నిర్బంధాలను ఎదుర్కొన్నా, నమ్మిన సిద్ధాంతాన్ని పట్టిన జెండాను వదలకుండా వందేళ్లుగా దేశం కోసం ప్రజల కోసం నిలబడిన పార్టీ సిపిఐ అటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ సంస్థగతంగా మహాసభలు జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తోందన్నారు. జులై 5, 6 తేదీల్లో జిల్లా మూడవ మహాసభలు కురవిలో జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రూపకల్పన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ జిల్లా మహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తక్కెళ్లపల్లి శ్రీనివాస్ రావు, రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డా. రాంచంద్రు నాయక్, ముఖ్యఅతిధులుగా పాల్గొంటారని తెలిపారు.

# పాఠశాలల తనిఖీకి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి



**-బకాయి బిల్లుల చెల్లింపు కొరకు త్వరలో ఉద్యమ కార్యాచరణ**

**-టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి**

కురవి,జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వం పాఠశాలల తనిఖీ కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని,బకాయి బిల్లుల చెల్లింపు కొరకు త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అన్నారు.సోమవారం టీఎస్ యూటీఎఫ్ కురవి మండల ముఖ్యకార్యకర్తల సమావేశం అధ్యక్షులు పి మంజుల అధ్యక్షతన ఎంపీ పీఎస్ రాజోలు లో జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవిహాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ కోసం డిఈఓ, డిప్యూటీ ఇఒ, ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులనువినియోగించుకోవాలని డిమాండ్ చేశారు.అవసరమైన చోట కొన్ని అదనపు పోస్టులను మంజూరు చేయాలని, ప్రత్యేక యంత్రాంగం ద్వారా మాత్రమే పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయులను పర్యవేక్షణ కోసంవినియోగించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు .ప్రత్యామ్నాయంగా ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల పర్యవేక్షణకు ఎంఈఒ తో పాటు అకడమిక్ పోస్టును అదనంగా సృష్టించాలన్నారు .ఉన్నత పాఠశాలల పర్యవేక్షణకురెవెన్యూ డివిజనుకు ఒక ఉప విద్యాధికారిని నియమించాలన్నారు.అన్నిజిల్లాలకు రెగ్యులర్ డిఈఒ లను నియమించాలని కోరారు. ఉపాధ్యాయులనుతనిఖీ అధికారులుగా నియమిస్తే క్యాడర్ సమస్యలు వస్తాయన్నారు. గతం లో మండల రిసోర్స్ పర్సన్స్ గా ఉపాధ్యాయులను నియమించినప్పుడువచ్చిన ప్రతికూల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మరొకసారిఅటువంటి విఫల ప్రయోగాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు.


ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టినవిధంగా ఉద్యోగుల పెండింగ్లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని,పెండింగ్ లో ఉన్న డి[illegible] ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రకటించని పక్షంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్రృషులు ఏ మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, మండల ప్రధాన కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు ఏ రమ్య, ఎస్కె అష్మత్ పాషా , డి ఎస్ శ్రీనివాస్ , భవాని , విజయరాణి , దయ తబిత, సుభాషిణి , తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ ల ఉచిత పంపిణీ




పాలకుర్తి జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేయడం జరిగింది.పూర్వ విద్యార్థులైన ఐకాన్ గ్రాఫిక్స్ ప్రొప్రైటర్లు హైదరాబాద్ లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ సభ్యులు పుస్కూరి సోమేశ్వరరావు,గునిగంటి సురేష్ రావు ల ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ఐదు నోటుబుక్కుల చొప్పున 50,000 రూపాయల విలువ గల నోట్ బుక్స్ ల ఉచిత పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్కూరి రమేష్ రావు,లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ అధ్యక్షులు కారుపోతుల వేణు,ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి శ్రీహరి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గునిగంటి భాగ్యలక్ష్మి,క్లబ్ ప్రధాన కార్యదర్శి కారుపోతుల వెంకటయ్య,మాజీ సర్పంచ్ పార్వతి- రాజేశ్వర్ రావు,మాజీ ఎంపీటీసీపుస్కూరి కళింగ రావు,గునిగంటి వాసు రావు,పన్నీరు వెంకన్న,తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నాగేంద్రస్వామి ఆలయం వద్ద నాగు పాము ప్రత్యక్షం



గీసుగొండ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లాలోనే ప్రసిద్ధమైన ఊకల్ హవేలీలోని శ్రీనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో నాగుపాము ప్రత్యక్షమైంది. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి నాగుపాము రూపంలో దర్శనమిచ్చారని ఆలయ అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు తెలిపారు.నేడు కుమార షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరుడు నాగుపాము రూపంలో ప్రత్యక్షమయ్యారని, స్వామివారి మహిమేనని ఆయన అన్నారు.

# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం



భీమదేవరపల్లి, జూన్ 30(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సామాజిక సేవకురాలు కర్ణ కంటి మంజులరెడ్డి ఆధ్వర్యంలో వేముల శివ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, ట్రోఫీ లను ఆయా టీం విజేతలకు అందజేశారు. గెలుపొందిన టీం సభ్యులను కాంగ్రెస్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ పూరి అశోక్ ముఖర్జీ, ఆదరి రవీందర్, హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జల సురేష్, నాయకులు పోగుల శ్రీకాంత్, నారగోని నరేందర్, గుడికందుల రాజు, వేముల శివ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విశ్రాంత జీవితం.. ప్రశాంతంగా సాగాలి..





## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఉద్యోగ విరమణ పొందిన ఎంపీడీవో లక్ష్మీనారాయణ దంపతులకు ఘన సన్మానం

దేవరుప్పుల జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య):విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగాలని దేవరుప్పుల ఎంపీడీవో లక్ష్మీనారాయణ పదవి విరమణ సన్మాన సభలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పేర్కొన్నారు. సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్ లో మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా ఉద్యోగ విరమణ చేస్తున్న లక్ష్మీనారాయణకు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపీడీవో లక్ష్మీనారాయణ దంపతులకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు ఎంపీడీవోలు తాసీల్దారులు శాఖ పరమైన సిబ్బంది ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ సౌమ్యుడని క్షేత్రస్థాయి నుంచి ఎదిగి అవిశ్రాంతంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించారన్నారు. 31 సంవత్సరాలు అంకితభావంతో సేవలను అందించి ఎన్నో అవార్డును పొందారని అభినందించారు. అనంతరం లక్ష్మీనారాయణ దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ పదవి విరమణ వీడ్కోలు సభలో డిప్యూటీ సీఈవో సరిత స్థానిక తహసిల్దార్ ఆడెపు అండాలు ఎంపీఓ తాటి సురేష్ కుమార్ డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు పలు శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో ఎమ్మార్వో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో నేడు జాబ్ మేళా....




మహబూబాబాద్ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు బయ్యారం గ్రామ సెక్రెటరీ శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి ఆధ్వర్యంలో బయ్యారం మండలం గ్రామపంచాయతీ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు, జాబ్ మేళాలో 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువతీ,యువకులు పాల్గొనాలని,వారికి ఉచిత హాస్టల్ వసతి, ఉచిత శిక్షణ సుమారు రెండు నెలలు ఉంటుందన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన వారికి 100% ఉద్యోగ అవకాశాలు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తున్నామని తెలిపారు. కావున ఆసక్తిగల బయ్యారం మండల యువతీ, యువకులు గ్రామపంచాయతీ లో జరిగే జాబ్ మేళాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# కేజీబీవీలో ఆరోగ్యం పై అవగాహన సదస్సు



తరిగొప్పుల జూన్ 30 మేజర్ న్యూస్ సూర్య వర్షాకాలం సీజన్ లో ప్రతి ఒక్కరూ సీజన్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తరిగొప్పుల మండల ఏఎన్ఎం వసంత రాణి  అన్నారు సోమవారం రోజున మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ  వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధుల పట్ల ప్రతి  ఒక్కరూ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని లేకుంటే అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు  ఏదైనా చిన్న చిన్న జబ్బులు చేసినప్పుడు భయపడకుండా అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులకు సమాచారాన్ని అందించాలని వారి ద్వారా మాకు సమాచారాన్ని అందిస్తారని వారు సూచించారు  ప్రతి ఒక విద్యార్థి స్వీయ నియంత్రణలో ఉండాలని  వర్షాకాలం కావడంతో  సీజన్ వ్యాధులు వచ్చేందుకు అవకాశాలు ఎక్కువ ఉన్నందున ప్రతి ఒక్క విద్యార్థి జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి  ప్రశాంత్ కేజీబీవీ స్పెషలాఫీసర్ సునీత ఆశా వర్కర్లు కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామస్తులకు అండగా బానోత్ రవి....



మహబూబాబాద్ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ మండలం, సోమల తండా గ్రామపంచాయతీ సికింద్రాబాద్ తండాలోని మారుమూల ప్రాంతానికి చెందిన బానోతు రవి గ్రామ పంచాయతీ లో నూతన అంగన్వాడీ బిల్డింగ్ కు శంకుస్థాపన చేశారు. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇల్లులు,సిసి రోడ్లు, సన్నబియ్యంతో ఉన్నత స్థాయి కుటుంబాలు తినే రేషన్ బియ్యం క్వాలిటీగా చూపించి తన గ్రామంలో శుభ్రత పై దృష్టి పెట్టి,సీజన్ వ్యాధుల పై ప్రత్యేకత అవగాహన కల్పింస్తు, పాఠశాల ఉపాధ్యాయులతో పిల్లలకు చదువులపై అవగాహన కల్పించారు.భవిష్యత్తులో పిల్లలు ఎత్తుకు ఎదగాలని, మంచి ఉద్యోగాలు సంపాదించాలని గ్రామం పేరు నిలబెట్టాలని కోరారు.

పేదోళ్లకు ఇందిరమ్మ ఇండ్ల అర్హత పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు భాను, సుమన్ ,భూక్య శ్రీను ,మురళి, భద్రు ,బాలు, అంగన్వాడీ టీచర్,ఆయమ్మ, తండా యూత్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మండపాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



పాలకుర్తి జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో గల కళ్యాణ మండపాన్ని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలించారు.ఈ యొక్క కళ్యాణ మండపం మహిళా సంఘాలకు ఎస్ఎల్ఎన్ ఈవెంట్ మేనేజ్మెంట్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆగస్టు వరకు కళ్యాణ మండపం పనులు పూర్తి చేసి వాడుకలోకి తెస్తామని అనిఆయన అన్నారు.ఆయన వెంట అదనపు డి ఆర్ డి ఓ నూరుద్దీన్, డిపిఎం రాజేంద్రప్రసాద్,ఎంపీడీవో రాములు,ఏపీఎం నరేంధర్,ఎంపీవో రవీందర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు జి.భాగ్యలక్ష్మి కార్యదర్శి సుమలత తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సోమేశ్వర కళ్యాణ మండపాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకురండి




## బి ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్

పాలకుర్తి జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య)శ్రీ సోమేశ్వర కళ్యాణ మండప పనులు త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ కి బి ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ ఆయన ను కలిసి వినతి పత్రం అందజేశారు.దానికి అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పకుండ పూర్తిచేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాచర్ల ఎల్లయ్య,కారుపోతుల వేణు,పాము శ్రీనివాస్,దారవత్ యాకుబ్ నాయక్,దార శంకరయ్య,లకావత్ వెంకట్ నాయక్,గర్వందుల మల్లేష్,కోలా నారాయణ,లకావత్ నాగరాజు,ఎడవెల్లి రమేష్, ఉప్పల సాయి తదితరులు పాల్గొన్నా

# బీంసాగర్ డాక్టర్ అందించిన సేవలు అద్భుతమైనవి

## పదవికి విరమణ మాత్రమే విరమణ సేవల కాదు

## డా "నెహ్రూ



**మహబూబాబాద్ టౌన్ జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య)** మహబూబాబాద్ స్థానిక ఐఎంఏ హాల్ నందు డాక్టర్ బి.సాగర్ ఎండి పీడియాట్రిక్ పదవి విరమణ కార్యక్రమం డాక్టర్ రమేష్ అధ్యక్షతన జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ పాల్గొని ఘనంగా సన్మానించి అనంతరం వారు మాట్లాడుతూ బీంసాగర్ డాక్టర్ అందించిన సేవలు గురించి కొనియాడారు వారు అనేక క్యాంపులు నిర్వహించారని వికలాంగులకు సర్టిఫికెట్లు అందించారని ఏరియా ఆసుపత్రి నందు సీమాంగ్ సెంటర్ కు కృషిచేసి వేయించారని, కోవిడ్ పిరియడ్ నందు అద్భుతమైన సేవలను అందించారని అభినందించారు. అలాగే డాక్టర్ నెహ్రూ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా వారు అనేక సేవలు చేయాలని ఇది పదవికి విరమణ మాత్రమే సేవల కాదని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, సివిల్ సర్జన్స్ డాక్టర్ వైదేహి, డాక్టర్ చంద్రశేఖర్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ, డాక్టర్ చింత రమేష్,పటీవిఎన్జీవో అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, డాక్టర్ బొడ్డ మధుసూదన్ రావు, డాక్టర్ సుగుణాకర్, సూపర్డెంట్ డాక్టర్ వీరన్న, డాక్టర్లు మరియు నాలుగు సీఎస్సీల సిబ్బంది మరియు గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



## డాక్టర్ శ్రీకాంత్

వెంకటాపూర్(రామప్ప) జూన్ 3%శీ% మేజర్ న్యూస్ సూర్య : సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంతో పాటు తిమ్మాపూర్, నర్సాపూర్, గుర్రంపేట, రాజేశ్వరరావు పల్లి గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి 284 మంది ని పరీక్షించారు. 15 మంది జ్వర పీడితులను గుర్తించి వారికి మలేరియా డెంగ్యూ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నివాస ప్రాంతాలలో నీరు నిలవకుండా చూడాలని అన్నారు మీరు నిల్వ ఉంటే అక్కడ దోమలు మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. టైఫాయిడ్ పచ్చకామర్లు కలరా వంటి వ్యాధులు నిర్మూలించడానికి కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్తను కానీ సబ్ సెంటర్లలో సంప్రదించి అవసరమైన మందులను తీసుకోవాలన్నారు పరిస్థితి విషమంగా ఉంటే వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి అవసరమైన రక్త పరీక్షలు చేయించుకొని మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్వతి , చందన,నవీన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య అనూహ్యంగా పెరిగి మండలంలోని టాప్

## జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న



దేవరుప్పుల జూన్ 30 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని మాదాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అనూహ్యంగా పెరిగిన మండలంలోనే టాప్ లో నిలిచిందని జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న అన్నారు. గ్రామ ఎంపీపీఎస్ పాఠశాలకు దాత బిల్లా రమేష్ 4 కంప్యూటర్ లు ఇప్పించగా.. సోమవారం ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. గత సంవత్సరం 29 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల కాస్త 2025-26 సంవత్సరానికి గాను సుమారు 90 అయినందుకు డిఈఓ అభినందించారు. విద్యార్థులు అత్యధికంగా పెరిగిన దాంట్లో ఇది టాప్ లో ఉందని వారు అన్నారు. దీన్ని అభినందిస్తూ.. పాఠశాలకు కావాల్సిన అదనపు టీచర్, రెండు గదులు, వాల్ పెయింటింగ్స్, బెంచెస్ తదితర వసతులను కేటాయిస్తామని డీఈవో తెలిపారు. కాగా పాఠశాలలో విద్యార్థులు పెరగడానికి సహకరించిన గ్రామ యూత్ వర్రె సతీష్, పేరపు నరేష్, లకావత్ యాకు లను శాలువాతో సత్కరించి అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. డిసిఈబి చైర్మన్ జి.చంద్రబాబు, ఎంఈఓ కళావతి, కోల్కొండ కాంప్లెక్స్ హెచ్ఎం పి.వెంకన్న, ప్రధానోపాధ్యాయురాలు నల్ల లలిత, జెడ్పిహెచ్ఎస్ మాదాపురం హెచ్ఎం వి.రమేష్, ఏఏపీసీ చైర్మన్ వి.వసంత, పాఠశాల సిబ్బంది సుర్జిత్, జీవన్, నరసింహులు, అంగన్వాడి టీచర్స్ తదితరులున్నారు.